www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 4 సంచిక -66 శనివారం 20 జూన్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545




## జూన్ 25 నుంచి ఇంటింటి సర్వే

- తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రక్షాళన...
- తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సన్నాహాలు
- జూన్ 25 నుంచి ఇంటింటికి వచ్చి వివరాల సేకరణ
- సుమారు 25 ఏళ్ల తర్వాత జరుగుతున్న అతిపెద్ద కసరత్తు
- సన్నద్ధతపై అధికారులతో సీఈఓ సుదర్శన్ రెడ్డి సమీక్ష

# పాఠశాలల్లోనే దేశ భవిష్యత్

## ఎల్బీ స్టేడియం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి



- నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు
- తెలంగాణలో విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు
- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి
- విద్యార్థులకు యంగ్ ఇండియా స్కూల్ కిట్స్ అందచేత
- విద్యామంత్రిగా తానే నిరంతర పర్యవేక్షణ

**హైదరాబాద్,జూన్19(ప్రజావినికిడి):** దేశ బవిష్యత్ పాఠశాలల్లోనే ఉందని గ్రహించి, అందుకు అనుగుణంగా తెలంగాణ విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నామని అన్నారు. పేదలు ఆత్మన్యూన తకు లోనుకకాకుండా వారి పిల్లలకు కూడా ప్రైవేట్ తరహా విద్యను**మిగతా 2లో...**

## వార్షిక రుణ ప్రణాళిక రూ.8.10 లక్షల కోట్లు

- బ్యాంకర్ల కమిటీ సమావేశంలో రుణాలపై చర్చ
- రూ.3,86,249కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు వెల్లడి
- సిఎం చంద్రబాబు అధ్యక్షతన బ్యాంకర్ల కమిటీ భేటీ




**అమరావతి,జూన్ 19(ప్రజావినికిడి):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. ఏపీ సచివాలయంలోని 5వ బ్లాక్‌లో శుక్రవారం మధ్యాహ్నం 235వ బ్యాంకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ భేటీలో 2026-27 వార్షిక రుణ ప్రణాళికపై బ్యాంకర్లతో సీఎం చంద్రబాబు చర్చించారు. వ్యవసాయ రంగం, ఎంఎస్ఎంఈలు, స్వయం సహాయ సంఘాలు, కౌలు రైతులకు అందించిన రుణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగానికి రూ.3,86,249కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబుకు బ్యాంకర్లు వివరించారు. ఎంఎస్ఎంఈ రంగానికి రూ.1,17,357కోట్లు, ప్రాధాన్య రంగానికి రూ.5,19,693కోట్ల రుణాలు అందించినట్లు వెల్లడించారు. దక్షిణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో రుణాల పంపిణీ 137 శాతం మేర ఉన్నట్లు సీఎం చంద్రబాబుకు తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకర్లకు**మిగతా 2లో...**

## ఏపీలో రెండు విషాదాంతాలు..

### కుటుంబ కలహాలతో ఏడుగురి మృతి




- ప్రకాశం జిల్లాలో ముగ్గురు కూతుళ్లకు విషమిచ్చి చంపి, తండ్రి ఆత్మహత్య
- శ్రీకాకుళంలో ఇద్దరు పిల్లలతో కలిసి రైలు కిందపడి తల్లి బలవన్మరణం



## మూసీ రివర్ ఫ్రంట్ కు కేంద్రం అనుమతి..

- ధన్యవాదాలు తెలిపిన రేవంత్ రెడ్డి
- రక్షణ శాఖ భూములు వినియోగించుకునేందుకు కేంద్రం అనుమతి
- 83.81 ఎకరాల డిఫెన్స్ భూమి వినియోగించుకోవడానికి క్లియరెన్స్ ఇచ్చిన కేంద్రం

**హైదరాబాద్,జూన్19(ప్రజావినికిడి):** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, పునరుజ్జీవన ప్రాజెక్టులో ఒక కీలక ముందడుగు పడింది. హైదరాబాద్‌లోని బాపూఘాట్‌ను 'గాంధీ సరోవర్' ప్రాజెక్టుగా అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టు పరిధిలోకి వచ్చే రక్షణ శాఖ భూములను వినియోగించుకునేందుకు వీలుగా కేంద్రం పని అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.**మిగతా 2లో...**

## హైదరాబాద్‌లో జనసేన కార్యాలయం

- మణికొండ మల్కం చెరువు సమీపంలో కొత్త ఆఫీస్
- జెండా ఎగురేసి ప్రారంభించిన జనసేనాని పవన్ కళ్యాణ్



**హైదరాబాద్,జూన్19(ప్రజావినికిడి):** హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం అయ్యింది. పార్టీ అధినేత, ఎపి డిప్యూటి సిఎం÷- పవన్ కళ్యాణ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. హైదరాబాద్‌లోని మణికొండ మల్కం చెరువు సమీపంలో నూతనంగా నిర్మించిన జనసేన తెలంగాణ రాష్ట్ర కార్యాలయం శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జనసేన జెండాను ఆవిష్కరించి కార్యాలయంలోకి అడుగుపెట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి నమస్కరించి, రాష్ట్ర నాయకులతో ముచ్చటించారు**మిగతా 2లో...**

## ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

- మాఫియా నాయకుడిగా రేవంత్ వ్యవహార శైలి
- కెసిఆర్‌ను తిట్టడమే పనిగా పాలన సాగిస్తున్నారు
- మల్కాజిగిరి కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ విమర్శలు




## ట్రంప్ మాట బేఖాతరు..

## లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు

- వైమానిక దాడుల్లో దాదాపు 16 మంది మృతి
- ఇటీవలే అమెరికా-ఇరాన్ మధ్య ఒప్పందం
- ఒప్పందం ప్రకారం లెబనాన్‌పైనా సైనిక చర్యలు ఆపాలి
- అమెరికా హెచ్చరికలను బేఖాతరు చేసిన నెతన్యాహు
- తాజా ఘర్షణలతో శాంతి ప్రయత్నాలకు గండిపడే అవకాశం




**జూన్19(ప్రజావినికిడి):** ఇరాన్-అమెరికా మధ్య తాజాగా కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన గంటల్లోనే మళ్లీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. లెబనాన్ దక్షిణ ప్రాంతాలపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో కనీసం 16 మంది మరణించినట్లు అక్కడి ప్రభుత్వ వార్తా **మిగతా 2లో...**



# ఆర్మేపురం లో వరాహ శ్రీ పూజా సామాగ్రి షోరూమ్ ప్రారంభోత్సవం





**కొత్తపేట,జూన్ 19, (ప్రజావినికిడి)** ఆర్మేపురం రోడ్ నంబర్2లోని ప్రత్యంగర వారాహి దేవి ఆలయ కమాన్ రోడ్డులో వరాహ శ్రీ పూజా సామాగ్రి షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైతన్యపురి బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట మహేష్ యాదవ్, కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్,ఆర్కే పురం డివిజన్ మాజీ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు చిలక ఉపేందర్ రెడ్డి, బుగ్గారపు వరుణ్ గుప్తా,శ్రీనివాసు, సౌజన్యతో పాటు బంధుమిత్రులు, పార్టీ అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ, వ్యాపార రంగంలో ముందుకు సాగుతున్న యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.భక్తులకు అవసరమైన పూజా సామాగ్రి ఒకే చోట అందుబాటులో ఉండటం సంతోషకరమని పేర్కొన్నారు.షోరూమ్ నిర్వాహకులు స్వర్ణ మంజుల, కిరణ్ మాట్లాడుతూ, తమ వద్ద అన్ని రకాల పూజా సామాగ్రి హోల్ సేల్ సరఫరా సౌకర్యంతో అందుబాటులో ఉంటుందని తెలిపారు. నాణ్యమైన పూజా వస్తువులను సరసమైన ధరలకు అందిస్తున్నామని, భక్తులు తప్పకుండా ఒకసారి షోరూమ్‌ను సందర్శించి సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా సాగింది.

# దూసకల్ గ్రామం లో ప్రాథమిక పాఠశాల పునఃప్రారంభం..



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
ఫరూక్ నగర్ మండల దూసకల్ గ్రామంలో విద్యార్థుల,తల్లి తండ్రులను కోరడం ఏమనగా తమ పిల్లలని ప్రాథమిక పాఠశాలలో (2026-27) విద్యా సంవత్సరానికి పాఠశాలకు పంపించాలని కోరడమైనది అని ప్రైమరీ ప్రధానోపాధ్యాయులు రేవతి తెలిపారు. విద్యార్థులు నాణ్యమైన విద్యతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన,క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు అదేవిదంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందవచ్చని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. తల్లిదండ్రులు అందరు తమ పిల్లలకు నాణ్యమైన విద్య, చక్కని భవిత కోసం ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని అదే విధంగా పిల్లల భవిష్యత్తుని తీర్చిదిద్దడానికి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయబృందం చేత ఎఫ్ ఎల్ ఎన్ విద్య బోధనతో ముందుకి తీసుకెళ్ళాలని కోరారు.మన ప్రభుత్వ పాఠశాల ప్రతి పిల్లవాడిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో,ప్రతి రోజు మధ్యాహ్న భోజనం పోషక ఆహారం అందుతుంది, నాణ్యమైన విద్య ద్వారా డిజిటల్ బోధన ప్రవేశాలకు అవకాశాలు, క్రీడలు ,సాంస్కృతిక కార్యక్రమాలు, క్రమశిక్షణతో ఉంటాయి కాబట్టి , ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో పాఠశాలలో చదివించాలని ప్రధానోపాధ్యాయులు కోరారు.

# ట్రాఫిక్ నియమాలు పాటిస్తే సురక్ష జీవితం

## ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ డీసీపీ శివమ్ ఉపాధ్యాయ

## కొత్తూరు వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం



**కొత్తూర్,జూన్ 19,(ప్రజావినికిడి):**వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తేనే సురక్షితంగా తమ గమ్యాలకు చేరుకుంటారని ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ డీసీపీ శివమ్ ఉపాధ్యాయ అన్నారు.శుక్రవారం కొత్తూరు వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంనిర్వహించారు.
ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ డీసీపీ శివమ్ ఉపాధ్యాయ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీ,షాద్‌నగర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ,కొత్తూరు ఎస్‌హెచ్‌ఓతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీసీపీ శివమ్ ఉపాధ్యాయ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్,సీటుబెల్ట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాంతక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు.రహదారి భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సురక్షిత ప్రయాణానికి ట్రాఫిక్ నిబంధనలే ప్రధానమని పేర్కొన్నారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారికి కౌన్సెలింగ్ నిర్వహించి,భద్రత కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అవగాహన కార్యక్రమం సందర్భంగా పలువురు వాహనదారులు హెల్మెట్లు కొనుగోలు చేసి ధరించారు.సుమారు150 మందికి పైగా ప్రజలు పాల్గొన్న ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని,ప్రజల భాగస్వామ్యంతో ట్రాఫిక్ భద్రతపై మరింత చైతన్యం పెరుగుతుందని కొత్తూరు సీఐ నర్సయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయం నుండి ఉమ్రా యాత్రకు బయలుదేరిన భక్తులు..



**శంషాబాద్, (ప్రజావినికిడి):** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి సౌదీ ఎయిర్లైన్స్ విమానంలో ఉమ్రా యాత్రకు భక్తులు బుధవారం బయలుదేరారు. ఇస్లామిక్ నూతన సంవత్సరం ను పురస్కరించుకొని అల్ మిజన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో ఉమ్రా యాత్ర చేసుకోవడానికి శంషాబాద్ విమానాశ్రయం నుండి 53 మందికి పైగా ప్రయాణికులు బయలుదేరారు. ఈ యాత్రలో తెలంగాణ రాష్ట్ర లోని తాండూర్, వికారాబాద్, హైదరాబాద్, సికింద్రాబాద్ తో పాటు ఆంధ్ర ప్రదేశ్ కర్నూలు వాసులు ఉన్నారు. శంషాబాద్ ఎయిర్పోర్టులో ప్రయాణికులకు వారి కుటుంబ సభ్యులు ఘన వీడ్కోలు పలికారు. అల్ మిజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజర్ మహమ్మద్ ఫవ్వద్ అలీ మాట్లాడుతూ, ఇస్లామిక్ నూతన సంవత్సరంలో ప్రయాణికులు మొదటి ఉమ్రా యాత్ర చేసుకోవడం సంతోషకరం అన్నారు.అల్ మిజన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ ఫయాజ్ అలీ హజ్ యాత్ర లో ఉన్నారని,హజ్ యాత్ర పూర్తి కాగానే ఈ ప్రయాణికులను జిద్దా ఎయిర్ పోర్ట్ లో రిసీవ్ చేసుకుని ఈ ప్రయాణికులతో కలిసి ఉమ్ర కూడా నిర్వహించుకుంటారని తెలిపారు పుణ్యక్షేత్రాలను సందేశం సందర్శించడం ద్వారా ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని సంవత్సరానికి ఒక్కసారైనా మక్కా మదీనా లాంటి పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలని సూచించారు. మక్కా మదీనాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తే దైవచింతలతో పాటు మనసుకు ప్రశాంతత లభిస్తుందన్నారు.



# లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణ ప్రక్రియకు ప్రభుత్వం ఆదేశాలు..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడి..**

**త్వరలోనే రిజర్వాయర్ భూములను పరిశీలించనున్న రంగారెడ్డి పాలమూరు వికారాబాద్ జిల్లాల కలెక్టర్లు..**

**ప్రభుత్వం అధికారులకు ఆదేశాలపై ఎమ్మెల్యే స్పష్టీకరణ..**

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలకు సాగు, తాగునీరు అందించే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియను ప్రారంభించాలని తెలంగాణ ప్రభుత్వం అధికారులను ఆదేశించిందనీ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ఈ మేరకు నీటిపారుదల మరియు కమాండ్ ఏరియా అభివృద్ధి (ఇరిగేషన్ అండ్ క్యాడ్) శాఖ కార్యదర్శి ఈ.



శ్రీధర్ మెమో నెం. 4884/ఎల్ఎ/2026 జారీ చేశారనీ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లా పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించి, ప్రాణహిత-చేవెళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (పిఆర్ఎల్ ఐఎస్) పరిధిలోని లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌కు అనుసంధానించే ప్రధాన పైప్‌లైన్ నిర్మాణం కోసం అవసరమైన భూసేకరణకు సంబంధించిన సర్వే పనులు చేపట్టాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. దీంతో రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల కలెక్టర్లు మరియు మహబూబ్‌నగర్ చీఫ్ ఇంజనీర్ భూసేకరణ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వం కోరినట్లు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలకు సాగు తాగునీటి సరఫరా మెరుగుపడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వం వెనువెంటనే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ప్రక్రియలో భాగంగా అధికారికంగా ముందడుగు వేస్తుండడం ప్రశంసనీయమని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. అదేవిధంగా ఆ జిల్లాల కలెక్టర్లు త్వరలోనే సంబంధిత భూములను త్వరలోనే పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

# ఓటు హక్కు పరిరక్షణే ప్రజాస్వామ్యానికి బలమైన పునాది

## షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ - ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమం

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపల్ సమావేశ మందిరంలో ఎస్ఐఆర్ (సర్) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,వైస్ చైర్మన్ అందె మోహన్ ముదిరాజ్, బీఎల్‌వోలు, బీఎల్ఏలు తదితరులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ అవగాహన కోసం వేస్తున్న ప్రతి అడుగు ప్రజా చైతన్యానికి నాంది పలుకుతుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి అత్యంత విలువైన రాజ్యాంగబద్ధమైన హక్కు అని పేర్కొన్నారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం మనందరి బాధ్యత అని,నకిలీ ఓట్లకు



తావులేకుండా ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా బీఎల్‌వోలు, బీఎల్ఏలు అత్యంత బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు,అధికారులు, యువత కలిసి ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రతి ఇంటికి చేర్చాలని పిలుపునిచ్చారు. మన ఓటు,మన భవిష్యత్తు ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండాలి..అనే



సంకల్పంతో ముందుకు సాగాలని,ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ కోరారు.
ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు,కో-ఆప్షన్ సభ్యులు, అఖిలపక్ష నాయకులు,పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన స్వర్ణ కారులు..

**మల్టీ ఫ్లెక్స్ బడాబాబుల దుకాణాలు రాకతో వేలవేల.. - నేడు దీన స్థితిలో స్వర్ణ కారుల బ్రతుకులు..**

**షాద్ నగర్ ఆర్డిఓ,ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రాలు అందించిన నేతలు..**




**షాద్ నగర్,(ప్రజావినికిడి):**అందమైన రకాల ఆభరణాలు తయారుచేసి బతుకు భారం వెళ్లదీస్తున్న స్వర్ణ కారుల పరిస్థితి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మరింత దయనీయంగా మారిందని స్వర్ణకారులను ఆదుకోవడానికి ప్రభుత్వం వారికి ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తూ,షాద్ నగర్ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ అలాగే ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రాలు సమర్పించారు.తెలంగాణ రాష్ట్రం సాధించడంలో విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల పాత్ర గణనీయమైనదని సాధించిన తెలంగాణలో స్వర్ణకారుల బతుకులు బాగుపడతాయని వారు అనుకున్నారని కానీ నేడు స్వర్ణకారుల పరిస్థితి నానాటికి దిగజారిపోతున్నదని కార్పొరేట్ బడా బాబులు పెద్ద ఎత్తున పెట్టుబడులతో జువెల్లరీ షాపులు నెలకొల్పి మోసపూరిత ఆర్భాటపు ప్రకటనలతో స్వర్ణకారుల పని సామర్థ్యాన్ని దెబ్బతీస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి స్వర్ణకారులను ఆదుకోవాలని,స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలిని నియమించాలని,జీవో నెంబర్ 272ను సవరణ చేసి పటిష్టంగా అమలుపరిచి స్వర్ణకారులను దొంగ బంగారం రికవరీ నుండి కాపాడాలని,50 సంవత్సరాలు దాటిన స్వర్ణకారులకు, గీత కార్మికులకు ఇచ్చే విధంగా 5వేల రూపాయల పింఛన్ మంజూరు చేయాలని వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మేడిపల్లి గోపాల్ చారి,ఉపాధ్యక్షులు దేశోజు గోవర్ధన చారి,ప్రధాన కార్యదర్శి తీగలపల్లి నరసింహ చారి, కోశాధికారి కమ్మదనం అశోక్ చారి, మధుసూదనాచారి,వెంకట్ చారి,రవి చారి లతో పాటు షాద్ నగర్ పట్టణ స్వర్ణకార సంఘం సభ్యులు స్వర్ణకారులు పాల్గొన్నారు..

# నాచారం ఐలాలో అనుమతులు లేని పాఠశాల.?

**ఎలాంటి అనుమతులు లేకుండానే పాఠశాల నిర్వహణ జరుగుతోందనే ఆరోపణలు..**

**పరిశ్రమల మధ్య విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు..**

**విద్యాశాఖ అధికారుల మౌనం వెనుక ఆంతర్యం ఏమిటి.?**

**పారిశ్రామిక ప్రాంతంలో విద్యార్థుల ఆరోగ్యంపై ఆందోళనలు..**

**ఫిర్యాదులున్నా ఎంఈఓ,డీఈఓ చర్యలు ఎక్కడ.?**

**ప్రశ్నించిన రిపోర్టర్లపై బెదిరింపుల ఆరోపణలు..**




**నాచారం,(ప్రజావినికిడి):**
నాచారం పారిశ్రామిక వాడలో రెసొనెన్స్ పేరుతో నిర్వహిస్తున్న ఒక పాఠశాలపై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు లేకుండానే విద్యాసంస్థ నడుస్తోందని స్థానికులు, సామాజిక కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నప్పటికీ,సంబంధిత అధికారులు స్పందించకపోవడం చర్చనీయాంశంగా మారింది.

విద్యాసంస్థలను నిర్వహించడానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పలు అనుమతులు, భద్రతా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు తప్పనిసరి. అయితే ఈ పాఠశాల వద్ద అన్ని అనుమతులు ఉన్నాయా? లేకపోతే ఇప్పటివరకు అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదనే ప్రశ్నలు స్థానిక ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.


ఇదిలా ఉండగా, పారిశ్రామిక వాడలో ఉన్న ఈ పాఠశాల పరిసర ప్రాంతాల్లో కాలుష్య సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. పరిశ్రమల నుంచి వెలువడే వాయు కాలుష్యం చిన్నారుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఊపిరితిత్తుల సమస్యలు, అలర్జీలు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల భద్రతను పక్కనపెట్టి విద్యాసంస్థను కొనసాగించడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్న తలెత్తుతోంది.

మరోవైపు,ఈ అంశాన్ని వెలుగులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్న కొందరు రిపోర్టర్లు, సామాజిక కార్యకర్తలపై పాఠశాల యాజమాన్యం ఒత్తిళ్లు, బెదిరింపులకు పాల్పడుతోందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో అవినీతి, అక్రమాలు లేదా ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలను ప్రశ్నించడం ప్రతి పౌరుడి హక్కు. అలాంటి ప్రశ్నలను అణచివేయడానికి బెదిరింపుల మార్గాన్ని ఎంచుకోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

ఈ వ్యవహారంలో ఎంఈఓ,డీఈఓ కార్యాలయాల పాత్రపైనా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాలకు అవసరమైన అనుమతులు లేకుంటే ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఫిర్యాదులు అందలేదా? అందితే విచారణ ఎందుకు జరగలేదు? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది. ప్రజల్లో వినిపిస్తున్న అనుమానాలకు చెక్ పెట్టాలంటే అధికారులు వెంటనే స్పందించి వాస్తవ పరిస్థితిని వెల్లడించాల్సిన అవసరం ఉంది.విద్యార్థి సంఘాల మౌనం కూడా చర్చకు దారి తీస్తోంది. విద్యార్థుల హక్కులు,భద్రత, ఆరోగ్య అంశాలపై తరచూ స్పందించే సంఘాలు ఈ అంశంలో ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చిన్నారుల భవిష్యత్తుకు సంబంధించిన అంశం కావడంతో అన్ని వర్గాలు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

పాఠశాల నిర్వహణపై వచ్చిన ఆరోపణలు, అనుమతుల అంశం,కాలుష్య ప్రభావం, బెదిరింపుల ఆరోపణలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుంచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల ఆరోగ్యం,భద్రత, విద్య విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని వారు స్పష్టం చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు కంటే ఎవ్వరూ గొప్పవారు కాదు. ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ జరిగి నిజాలు వెలుగులోకి రావాల్సిందే"అని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.




# రూ.87 కోట్ల విలువైన సీఆర్ఎఫ్ (సిఆర్ ఎఫ్) రోడ్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు..





**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లు గేమ్ ఛేంజర్‌గా మారనున్నాయి : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో చేపట్టిన, పూర్తయిన సుమారు రూ.87 కోట్ల విలువైన సెంట్రల్ రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సిఆర్ఎఫ్) రోడ్ల పనులకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి,రాష్ట్ర రోడ్లు-భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి శుక్రవారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, తిమ్మాపూర్ గ్రామానికి వివిధ ప్రాంతాలతో మెరుగైన రహదారి అనుసంధానం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ నిధులతో సుమారు రూ.100 కోట్ల వ్యయంతో పలు రహదారి నిర్మాణ పనులు మంజూరు చేసినట్లు తెలిపారు.కొంగర, రావిరాల,శ్రీశైలం రోడ్డు, లాచునూరు, అవరమియగూడెం,జబార్‌గూడ, ఎలిమినేడు, కప్పాడు, తుర్కగూడెం, చర్లపటేల్‌గూడెం, ఇబ్రహీంపట్నం రోడ్డు, గుమ్మడవెల్లి, మీర్‌ఖాన్‌పేట, కుర్మిద్ద తదితర ప్రాంతాలకు మెరుగైన రహదారి అనుసంధానం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా మాదాపూర్, బేగంపేట్ ప్రాంతాలతో కూడా కనెక్టివిటీ పెంచే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. రంగారెడ్డి జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడితే గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న ఈ ప్రాంతం పట్టణీకరణ దిశగా వేగంగా అభివృద్ధి చెందుతోందని, ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లు దేశవ్యాప్తంగా ప్రతిపాదించిన బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుల్లో భాగంగా తెలంగాణకు మూడు హైస్పీడ్ రైలు కారిడార్లు ప్రతిపాదించబడినట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. హైదరాబాద్‌పూణే, హైదరాబాద్‌బెంగళూరు, హైదరాబాద్‌చెన్నై మార్గాల్లో బుల్లెట్ ట్రైన్ల ఏర్పాటుకు ప్రాథమిక అంచనా వ్యయం సుమారు రూ.5 లక్షల కోట్లు కాగా,భూసేకరణ వ్యయాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇది రూ.10 లక్షల కోట్ల వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్ కారిడార్లకు సంబంధించిన సర్వే పనులు కొనసాగుతున్నాయని, సర్వే మరియు డీపీఆర్ (డిపిఆర్) పూర్తైన వెంటనే టెండర్ల ప్రక్రియ చేపట్టి పనులను వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు.ఈ మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారనున్నాయని అభిప్రాయపడ్డారు. అలాగే హైదరాబాద్ చుట్టుపక్కల మరో రింగ్ రోడ్డు ఏర్పాటు చేసే దిశగా కూడా ఆలోచనలు జరుగుతున్నాయని,ఉత్తర హైదరాబాద్ ప్రాంతంలో భూసేకరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.20 వేల కోట్ల నుంచి రూ.25 వేల కోట్ల వరకు వ్యయం అయ్యే అవకాశం ఉందన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని రంగారెడ్డి జిల్లా గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయనిఈ ప్రాంత అభివృద్ధికి రహదారి అనుసంధానం అత్యంత కీలకమని పేర్కొన్నారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృషితో ఈ ప్రాంతానికి కేంద్ర నిధుల ద్వారా రూ.100 కోట్ల విలువైన రహదారి పనులు మంజూరైనట్లు తెలిపారు.గతంలో కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు అందకపోవడం వల్ల కొన్ని రహదారి పనులు ఆలస్యమైన విషయం వాస్తవమేనని అంగీకరించిన మంత్రి, ఇకపై అలాంటి పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కొంగర,రావిరాల, తిమ్మాపూర్, లాచునూరు, అవరమియగూడెం తదితర ప్రాంతాలకు సంబంధించిన అన్ని రహదారి నిర్మాణ పనులను తక్షణమే సమీక్షించి, రాబోయే కొద్ది నెలల్లో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రంగారెడ్డి జిల్లా, ముఖ్యంగా కందుకూరు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాత అడ్మిట్ కార్డులు చెల్లవు

**వాట్సాప్ ద్వారా సచారం తెలుసుకునే వీలు**

**నీట్ విద్యార్థులకు ఎన్‌టిఎ కీలక సమాచారం**

**న్యూఢిల్లీ,జూన్19(ప్రజావినికిడి):**
నీట్ అడ్మిట్ కార్డులపై ఎన్‌టీఏ కీలక ప్రకటన చేసింది. అడ్మిట్ కార్డులను ఇప్పటికే డౌన్‌లోడ్ చేసుకున్నవారు మళ్లీ చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపింది. కొత్త అడ్మిట్ కార్డులను ఇంకా డౌన్‌లోడ్ చేసుకోని విద్యార్థుల కోసం ఎన్‌టీఏ నుంచి ఎస్ఎమ్ఎస్, ఈ-మెయిల్, వాట్సాప్ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. మే 3 నాటి పాత అడ్మిట్ కార్డులు ఇకపై చెల్లవని స్పష్టం చేసింది. కొత్త అడ్మిట్ కార్డ్‌లను అధికారిక వెబ్‌సైట్ నుంచి మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది. పలువురు విద్యార్థుల కోరిక మేరకు వారు కోరిన నగరాల్లో కొత్త పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. నీట్ 2026 అభ్యర్థుల కోసం ఎన్‌టీఏ వాట్సాప్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. జూన్ 21 ఆదివారం జరగబోయే నీట్ రీ-ఎగ్జామినేషన్ సమాచారం ఇకపై నేరుగా వాట్సాప్ ద్వారా అభ్యర్థులకు అందనుంది. 91- 78279 80287 నంబర్ నుంచి మాత్రమే అధికారిక సమాచారం వస్తుందని ఎన్‌టీఏ వెల్లడించింది. బ్లూ టిక్ లేని నంబర్ల నుంచి వచ్చే మెసేజ్‌లను నమ్మవద్దని విద్యార్థులను హెచ్చరించింది.

# హైదరాబాద్‌లో కొనసాగుతున్న ఫుడ్ సేఫ్టీ దాడులు

**ప్రముఖ హోటళ్లలో కుళ్లిన చికెన్ గుర్తింపు**

**పలు రెస్టారెంట్లకు నోటీసులు జారీ**

**హైదరాబాద్,జూన్19(ప్రజావినికిడి):** నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల స్పెషల్ డ్రైవ్ కొనసాగుతోంది. హోటల్స్, రెస్టారెంట్లలో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. 45 ప్రముఖ ఫుడ్ లే అవుట్లు, 8 పన్నీర్ తయారీ కేంద్రాలపై దాడులు చేశారు. మరో రెండు రోజులపాటు ఫుడ్ సేఫ్టీ, టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు కొనసాగనున్నాయి. ఈ దాడుల్లో రెస్టారెంట్లు, హోటల్స్ కిచెన్స్‌లో అధ్వానమైన పరిస్థితులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. జూబ్లీహిల్స్, మాదాపూర్‌లోని ప్రముఖ రెస్టారెంట్లలో రోజుల తరబడి కుళ్లిన చికెన్, పన్నీర్ ఉన్నట్లు సోదాల్లో బయటపడింది. దీంతో దాదాపు 20 రెస్టారెంట్లకు అధికారులు పెనాల్టీలు, నోటీసులు జారీ చేశారు. బేగంబజార్, కాటేదాన్ ప్రాంతాల్లో పన్నీర్ తయారీ కేంద్రాలపై దాడులు చేయగా.. అక్కడి వాతావరణం చూసి అధికారులే షాక్‌కు గురయ్యారు. గంజి పొడి, జంతువుల కొవ్వు ఉపయోగించి పన్నీర్ తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఫుడ్ సేఫ్టీ, టాస్క్‌ఫోర్స్ అధికారుల నేతృత్వంలో తనిఖీలు కొనసాగుతున్నాయి. పాతబస్తీలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లపై హెచ్ ఫాస్ట్ దాడులు నిర్వహించింది. వాడిన ఆయిల్‌ను పదేపదే వినియోగిస్తున్నట్లు గుర్తించారు. అత్యంత ప్రమాదకర రసాయనాలతో సాస్ తయారుచేసి విక్రయాలు జరుపుతున్నట్లు తేలింది. కుళ్లిన కూరగాయలతో సమోసాలు, ప్రమాదకర స్థితిలో ÷-రెడ్ చికెన్ తయారు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో ఫాస్ట్‌ఫుడ్ తయారీ గోదామును పోలీసులు మూసివేశారు.

# నల్లగొండ జిల్లాలో ఘోర ప్రమాదం

**పరసస్రం ఢీకొన్న రెండు కార్లు...ముగ్గురు మృతి -మృతుల్లో తండ్రీ కొడుకులు**

**నల్లగొండ,జూన్19(ప్రజావినికిడి):**



నల్లగొండ జిల్లాలోని పెద్దవూర మండలం రామన్నగూడెం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. రెండు కార్లు పరస్పరం ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో తండ్రీకొడుకులతో పాటు మరొకరు ఉన్నారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అలాగే గాయపడిన వారిని చికిత్స నిమిత్తం నాగార్జునసాగర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతిచెందిన తండ్రీకొడుకులు పల్నాడు జిల్లా ముప్పల్ మండలం కాకర్లపాలెం గ్రామానికి చెందిన కాకర్ల థామస్య(51), ప్రకాష్ రావు (35)గా గుర్తించారు. మరోవ్యక్తి వరంగల్ ఎస్ఎల్‌బీసీ సైట్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న సాయికుమార్(20)గా పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురి మృతితో వారి కుటుంబాల్లో విషాదఛాయలు అలముకున్నాయి.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

**విచారణకు హాజరైన చీకోటి ప్రవీన్**




**హైదరాబాద్,జూన్19(ప్రజావినికిడి):**
ఫోన్ ట్యాపింగ్ కేసులో బీజేపీ అధికార ప్రతినిధి చికోటి ప్రవీణ్ విచారణ ముగిసింది. దాదాపు గంటన్నరపాటు ప్రవీణ్‌ను సిట్ అధికారులు విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ సిట్ కార్యాలయంలో ఆయనను అధికారులు విచారించారు. విచారణకు ముందు సిట్ కార్యాలయం ఎదురుగా ఉన్న అమ్మవారి దేవాలయంలో దర్శనం చేసుకున్నారు చికోటి ప్రవీణ్. సిట్ విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. 'ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చాను. మా ఫోన్లు ట్యాప్ చేసి వ్యక్తిగత విషయాలను విన్నారు. ఊహించిన దానికన్నా ఘోరంగా ఫోన్ల ట్యాపింగ్ జరిగినట్లు విచారణలో నాకు అర్థమైంది. నేను 200మంది ఫోన్లు మాత్రమే ట్యాప్ అయ్యాయని అనుకున్నా. కానీ ఆ జాబితా రెండు వేలకు పైగా ఉంది. నాకు దగ్గరిగా ఉన్న వారి ఫోన్లనూ విన్నారు. విచిత్రం ఏమిటంటే, ఎక్కువగా బీఆర్ఎస్ నాయకులకు సంబంధించిన ఫోన్లనే ట్యాప్ అయ్యాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భార్యలు, పనిమనుషులకు సంబంధించిన ఫోన్లను ట్యాప్ చేశారు. రాధా కిషన్ రావు ఎవరో తెలియదని కేసీఆర్ అన్నారు. ఆయన నియామకానికి సంబంధించిన జీవో తెచ్చింది కేసీఆర్ కాదా?. ఇలాంటి నీచమైన రాజకీయాలు ప్రపంచంలో బీఆర్ఎస్ తప్ప ఎవరూ చేయరు. ఇది ముమ్మాటికీ కేసీఆర్, కేటీఆర్ చేయించిన ట్యాపింగే. రాధా కిషన్ రావు ఆస్తులపై విచారణ చేయించాలి. లేదంటే కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖలు రాస్తాం. ఫోన్ ట్యాపింగ్ కేసును సీఎం రేవంత్ రెడ్డి పారదర్శకంగా విచారణ చేయించాలి. నాపై ఈడీ దాడులు జరగడానికి ముందే నా ఫోన్ సంభాషణలు విన్నారు. ఈ కేసు నిందితులకు నార్కో అనాలిసిస్ పరీక్ష నిర్వహిస్తే అసలు నిజాలు బయటకు వస్తాయి' అని తెలిపారు. కాగా, బీఆర్ఎస్ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు తెలంగాణ డీజీపీకి చికోటి ప్రవీణ్ ఫిర్యాదు చేశారు. టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావు ట్యాపింగ్ చేసినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణలో చికోటి ఫోన్ ట్యాప్ అయినట్లు గుర్తించిన సిట్ అధికారులు నేడు విచారణకు పిలిచి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు.

# నేడు అన్నదాత సుఖీభవ నిధుల విడుదల

**రూ.3,125 కోట్లు పంపిణీకి రంగం సిద్ధం**

**46.85 లక్షల మంది రైతు కుటుంబాలకు లబ్ది**

**లింగంగుట్లలో అందచేయనున్న సిఎం చంద్రబాబు**

**అమరావతి,జూన్19(ప్రజావినికిడి):**



రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు అన్నదాత సుఖీభవ నిధులను ఎపి ప్రభుత్వం నేడు విడుదల చేయనుంది. శనివారం పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలోని లింగం గుంట్లలో జరిగే కార్యక్రమంలో ఈ నిధులను సీఎం చంద్రబాబు నాయుడు విడుదల చేయనున్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో తొలి విడత నగదును అన్నదాతల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ ద్వారా ఈ ఏడాది తొలి విడతగా రూ.3,125 కోట్లు పంపిణీ చేయనున్నారు. ఈ నగదు ద్వారా 46.85 లక్షల మంది రైతు కుటుంబాలకు లబ్ది చేకూరనుంది. మరో వైపు శనివారం ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం కింద నిధులను విడుదల చేస్తోంది. పశ్చిమ బెంగాల్ హుగ్లీ జిల్లాలోని తారకేశ్వర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు. దీంతో ఒక్కో రైతు ఖాతాలో రూ. 2 వేలు చొప్పున నగదు జమ కానుంది. దీంతో కేంద్రం, ఏపీ ప్రభుత్వం ఒకే రోజు రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నాయి.

ఇంకో వైపు జూన్ 30వ తేదీన రాష్ట్రంలోని రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ రోజు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మధిరలో నిర్వహించే సభలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిధులను విడుదల చేయనున్నారు.

--------

# 20 ప్రాంతాల్లో ఆధునిక ధాన్య సైలోలు

**ధాన్యం నిల్వ వ్యవస్థ ఆధునీకరణకు చర్యలు -ప్రస్తుత కొనుగోలు వ్యవస్థ కొనసాగుతుంది.**

**ఎస్‌హెచ్‌జీలు, పీఏసీఎస్‌ల పాత్ర యథాతథం -మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,జూన్19(ప్రజావినికిడి):**



రాష్ట్రంలో ధాన్యం నిల్వ వ్యవస్థను మరింత శాస్త్రీయంగా, ఆధునికంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రధాన వరి ఉత్పత్తి జిల్లాల్లో 20 ప్రాంతాల్లో అత్యాధునిక సైలోల ఏర్పాటుపై ప్రభుత్వం పరిశీలన చేస్తున్నట్లు వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో శుక్రవారం ధాన్య నిల్వ, రవాణా రంగానికి చెందిన ప్రముఖ సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో వరి ఉత్పత్తి, ధాన్యం కొనుగోళ్లు ప్రతి ఏడాది పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిల్వ సామర్థ్యాలను కూడా పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. అందులో భాగంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సైలోల ఏర్పాటును ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ప్రారంభ దశలో 50 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో సైలోల నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసే అవకాశాలను అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. సైలోలు ప్రస్తుతం అమలులో ఉన్న ధాన్యం కొనుగోలు, నిల్వ వ్యవస్థలకు ప్రత్యామ్నాయం కాదని, వాటికి అనుబంధంగా పనిచేసే ఆధునిక మౌలిక వసతులుగా ఉపయోగపడతాయని స్పష్టం చేశారు.'తెలంగాణలో రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లలో స్వయం సహాయక సంఘాలు, ఇకేపీ కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. భవిష్యత్తులో కూడా వారి పాత్ర కొనసాగుతుంది. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రస్తుత కొనుగోలు వ్యవస్థను కొనసాగిస్తూనే ఆధునిక సాంకేతికతను అనుసంధానం చేస్తాం' అని మంత్రి తెలిపారు. పంట కోతల అనంతరం నిల్వ నష్టాలను తగ్గించడం, ధాన్యం నాణ్యతను పరిరక్షించడం, రవాణా వ్యవస్థను వేగవంతం చేయడం, సరఫరా గొలుసును మరింత సమర్థవంతంగా మార్చడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు. సమావేశంలో పాల్గొన్న సాంకేతిక నిపుణులు ఆధునిక సైలోల ద్వారా ధాన్యం స్వీకరణ నుంచి నిల్వ, రవాణా వరకు మొత్తం ప్రక్రియను ఆటోమేటెడ్ పద్ధతిలో నిర్వహించవచ్చని వివరించారు. డిజిటల్ నాణ్యత పరీక్షలు, యాంత్రిక అన్‌లోడింగ్, సెన్సార్ ఆధారిత పర్యవేక్షణ, శాస్త్రీయ నిల్వ విధానాల ద్వారా ధాన్య నాణ్యతను దీర్ఘకాలం కాపాడవచ్చని తెలిపారు. ÷-రస్తుతం కొనుగోలు కేంద్రాలు, నిల్వ కేంద్రాల వద్ద ఎదురవుతున్న కార్మికుల కొరత, రవాణా ఆలస్యం వంటి సమస్యలకు కూడా ఈ వ్యవస్థ సమర్థవంతమైన పరిష్కారం చూపగలదని మంత్రి అభిప్రాయపడ్డారు. ల్గ÷ల్వే అనుసంధానంతో కూడిన ఆధునిక లాజిస్టిక్స్ వ్యవస్థ ద్వారా ధాన్యాన్ని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు, దేశవ్యాప్తంగా వినియోగ కేంద్రాలకు వేగంగా తరలించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రధాన వరి ఉత్పత్తి జిల్లాల్లో సైలోల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలు, నిల్వ సామర్థ్యాలు, పెట్టుబడి వ్యయం, అమలు విధానాలపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని మంత్రి సంబంధిత సంస్థలను ఆదేశించారు. 'ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా, పంపిణీ వ్యవస్థలను మరింత బలోపేతం చేసి రైతులకు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యంగా సాంకేతికతను వినియోగిస్తూ వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# మోదీ 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారు: జగ్గారెడ్డి



**హైదరాబాద్,జూన్19(ప్రజావినికిడి):**

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తన మార్క్ పొలిటికల్ కామెంట్స్‌తో మరోసారి వార్తల్లో నిలిచారు. సంగారెడ్డి వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జగ్గారెడ్డి, ఆయన భార్య ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై, ప్రధాని మోదీపై జగ్గారెడ్డి విరుచుకుపడ్డారు.సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న బీహెచ్‌ఈఎల్, బీడీఎల్, ఓడీఎఫ్, ఇక్రిశాట్, ఐఐటీ హైదరాబాద్ లాంటి జాతీయ స్థాయి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నీ నాడు కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చినవేనని జగ్గారెడ్డి గుర్తు చేశారు. కాంగ్రెస్ కష్టపడి నిర్మించిన ఇలాంటి ప్రభుత్వ ఆస్తులను... నేటి బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ప్రైవేటీకరణ చేస్తూ లూటీ చేస్తోందని మండిపడ్డారు."నెహ్రూ పాలనను బ్రేక్ చేశామని బీజేపీ నేతలు సంబరాలు చేసుకుంటున్నారు. రాహుల్ గాంధీ ముత్తాత (నెహ్రూ), నానమ్మ (ఇందిరా గాంధీ), తండ్రి (రాజీవ్ గాంధీ), తల్లి (సోనియా గాంధీ) ఈ దేశం కోసం ఏం త్యాగాలు చేశారో, ఎలాంటి సంస్థలు నిర్మించారో నేను ఆధారాలతో సహా వివరిస్తా. మరి గత 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న ప్రధాని మోదీ దేశానికి ఏం చేశారో బీజేపీ నేతలు సమాధానం చెబుతారా?" అని సూటిగా ప్రశ్నించారు.ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారని... ఈ లెక్కన దేశ యువతకు ఇప్పటివరకు ఏకంగా 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారంటూ జగ్గారెడ్డి మండిపడ్డారు. దేశం బాగుపడాలన్నా, నిరుద్యోగం అంతమవ్వాలన్నా రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేవలం ప్రెస్‌మీట్‌లకే పరిమితం కాకుండా.. రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకల జ్ఞాపకార్థం జగ్గారెడ్డి దంపతులు దాదాపు 350 మంది పాఠశాల చిన్నారులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసి తమ ఉదారతను చాటుకున్నారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వ పతనం

## కొడంగల్ నియోజకవర్గం నుండే మొదలవుతుంది

**కొడంగల్ లో రేవంత్ రెడ్డిని ఓడించి బిఆర్ఎస్ జెండా ఎగరవేస్థాం**

**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

**మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు (సార్) అవగాహన సమావేశం..**

**పాల్గొన్న మాజీ మంత్రులు సబితా ఇంద్రా రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

**మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేశ్వర్ రెడ్డి,మెతుకు ఆనంద్..**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**

కాంగ్రెస్ ప్రభుత్వ పతనం కొడంగల్ నియోజకవర్గం నుండే మొదలవుతుందని,ఉమ్మడి పాలమూరు జిల్లాలో బిఆర్ఎస్ గెలుపు కొడంగల్ నియోజకవర్గం నుండి మొదలుకానుందని,ఈ అసమర్థత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఓడించి బిఆర్ఎస్ జెండాను కొడంగల్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఎగరవేసి కేసీఆర్ నిమరొకసారి ముఖ్య మంత్రిగా చేసుకుందామని కొడంగల్ సభ్యత్వ నమోదు అదేవిదంగా (సార్) అవగాహన సమావేశంలో కొడంగల్ బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.కొండంగల్ పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు అలాగే సార్ అవగాహన సమావేశంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేశ్వర్ రెడ్డి,మెతుకు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొడంగల్ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ఇంచార్జ్ ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పార్టీ సభ్యత్వ నమోదును విస్తృతంగా చేపడుతునే సార్ సర్వే పట్ల అవగాహన ఉండాలని సర్వే సమయంలో సరైన సమాచారం ఇవ్వకపోతే ఓటు జాబితా నుండి పేరు తొలగిపోయే ప్రమాదం ఉందనే ఈ విషయాని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రహించాలని బూత్ స్థాయిలో మన ఓటర్ల పేర్లు



జాబితాలో నమోదు అయి ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని తెలియ జేశారు.ఈ సమావేశంలో కొడంగల్ నియోజకవర్గ మాజీ జడ్పిటిసిలు,మాజీ ఎంపిపిలు, సర్పంచులు,
బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూవివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

**రాష్ట్రంలో దశల వారీగా భూముల రీసర్వే -వచ్చేనెల నుంచి తొలిదశలో 2240 గ్రామాల్లో ప్రారంభం**

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్,జూన్19(ప్రజావినికిడి):** భూ సమస్యలు, భూవివాదాలు లేని తెలంగాణను నిర్మించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో భూ సర్వే నిర్వహించాలని కీలక నిర్ణయం తీసుకుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా భూముల రీసర్వే కార్యక్రమాన్ని వచ్చే నెల నుంచి దశల వారీగా ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. శుక్రవారం నాడు రెవెన్యూ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలుండగా తొలి దశలో హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాల నుంచి 70 గ్రామాల చొప్పున మొత్తం 2240 గ్రామాలను ఎంపిక చేసి రీసర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని.. అది అతని జీవనాధారమని ప్రతి అంగుళం భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూదార్, ప్రతి రైతుకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణను భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఈ రీ-సర్వే కార్యక్రమం చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో 1936 నాటి నిజాం కాలం సర్వే రికార్డులే ప్రధాన ఆధారంగా ఉన్నాయని, కాలక్రమేణా భూముల విభజనలు, ఉపసంఖ్యలు పెరగడం, పట్టణీకరణ విస్తరించడం, పరిపాలనా సరిహద్దులు మారడం వల్ల అనేక ప్రాంతాల్లో



భూముల అసలు హద్దులపై స్పష్టత లేకుండా పోయిందన్నారు. ఈ పరిస్థితులకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం సమగ్ర రీ-సర్వే చేపడుతోందని తెలిపారు. భూ వివాదాల పరిష్కారంలో భాగంగా రాష్ట్రంలో నిజాం కాలం నుంచి నక్షాలు లేని 378 గ్రామాలను గుర్తించామని, వాటిలో ఇప్పటికే 5 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి చేసి భూదార్ నంబర్లు కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన 373 గ్రామాల్లో కూడా రోవర్స్ వంటి ఆధునిక సాంకేతికతతో సర్వే పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేప్ వంటి పాత సర్వే పరికరాలకు పూర్తిగా స్వస్తి చెబుతున్నామని మంత్రి తెలిపారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్, క్యూజీఐఎస్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ శాస్త్రీయ పద్ధతిలో భూముల సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే 411 రోవర్స్ కొనుగోలు చేయగా, త్వరలో మరో 400 రోవర్స్ కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. భూముల రీ-సర్వే పూర్తయిన తర్వాత ప్రతి భూకమతానికి ఖచ్చితమైన హద్దులను నిర్ణయించి, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించనున్నట్లు మంత్రి తెలిపారు. ఆధార్ తరహాలో ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపుగా భూదార్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. డీజీపీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని క్యూజీఐఎస్ సాఫ్ట్‌వేర్‌లో నిక్షిప్తం చేసి భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు.తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వే నంబర్లు ఉండగా, ప్రస్తుతం అవి 2 కోట్ల 29 లక్షలకు పెరిగాయని రాష్ట్రంలోని అన్ని సర్వే నంబర్లకు దశలవారీగా భూదార్ నంబర్లు కేటాయించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించిందన్నారు. రీ-సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన మానవ వనరులను ప్రభుత్వం సమకూర్చిందని, 5,520 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి లైసెన్సులు జారీ చేశామని, భూవిస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6 మంది సర్వేయర్లను నియమించామని చెప్పారు. రాష్ట్రంలోని రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. భూముల రీ-సర్వే పూర్తయిన తర్వాత ప్రతి కమతానికి ఖచ్చితమైన సరిహద్దులు, ప్రత్యేక పటాలు సిద్ధమవుతాయని, తద్వారా భూ యాజమాన్యంపై ఎలాంటి వివాదాలకు తావు ఉండదన్నారు. భూ భారతి చట్టం ద్వారా సాగు భూముల రిజిస్ట్రేషన్లకు సర్వే పటం తప్పనిసరి చేసిన నేపథ్యంలో రీ-సర్వే ద్వారా భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ప్రక్రియలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా మారనున్నాయని తెలిపారు.

# వాట్సాప్‌లో పాఠశాల విద్యా సేవలు ప్రారంభం

**18 లక్షల మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులకు సమాచారం**

**విద్యాశాఖ, మీసేవ నేతృత్వంలో వినూత్న కార్యక్రమం**

**డిజిటల్ మస్కట్ గా పాలపిట్టతో సమాచార వ్యాప్తి**

**హైదరాబాద్,జూన్19(ప్రజావినికిడి):**

డిజిటల్ పాలనలో తెలంగాణ ప్రజాప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. విద్యాశాఖ ద్వారా అన్ని పాఠశాలల సమాచారం ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు, విద్యార్థులకు అందించనున్నారు. మీసేవ సహకారంతో వాట్సాప్ ద్వారా ఇకపై స్కూల్ అప్డేట్స్ నేరుగా వారి ఫోన్ కు చేరనున్నాయి. ఎల్‌బీ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ సేవలను అధికారికంగా ప్రారంభించారు. వినూత్న కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల మందికి పైగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాఠశాల విద్యకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం, సేవలు, ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను నేరుగా వాట్సాప్ ద్వారా పొందనున్నారు. విద్యా పురోగతి, పరీక్షల సమాచారం, విద్యా సామగ్రి పంపిణీ, స్కాలర్‌షిప్‌లు, పాఠశాల కార్యక్రమాలు, ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాల వంటి అంశాలపై సకాలంలో సమాచారం అందుబాటులోకి రానుంది. ప్లాట్‌ఫారమ్‌ను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వ సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ / కమ్యూనికేషన్స్ (ఎ÷ఇ/అ) శాఖకు





చెందిన ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ-మీసేవ విభాగం, పాఠశాల విద్యా శాఖతో కలిసి అభివృద్ధి చేసింది. విద్యార్థులు, తల్లిదండ్రులకు పారదర్శకంగా, సులభమైన రీతిలో వేగవంతమైన సేవలను అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ఈ డిజిటల్ సేవలను వినియోగించుకుంటున్నారు. వాట్సాప్ ద్వారా మీసేవ ప్రస్తుతం అందిస్తున్న ప్రధాన సేవలు ఇలా ఉన్నాయి. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టులు,హాల్ టికెట్ల డౌన్‌లోడ్,మార్కుల మెమోలు,పరీక్షా ఫలితాలు,ఎస్ఎస్‌సీ మెమోలు, బోనెడ్ సర్టిఫికెట్లు,ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్లు,ఎస్ఎస్‌సీ మెమో సవరణల దరఖాస్తులు సేవల వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గి, సమయంతో పాటు వ్యయం ఆదా అవుతోంది.

త్వరలో అందుబాటులోకి రానున్న సేవలు తదుపరి దశలో క్రింది సేవలను కూడా వాట్సాప్ వేదికలో అందుబాటులోకి తీసుకురానున్నారు. యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ వివరాలు,విద్యార్థుల హాజరు సమాచారం,ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు,మధ్యాహ్న భోజన పథకం వివరాలు,ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాలు,క్రీడలు, సహపాఠ్య కార్యక్రమాల సమాచారం, రెసిడెన్షియల్ పాఠశాలల సంక్షేమ కార్యక్రమాల వివరాలు,విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయ సేకరణ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా రాష్ట్ర పక్షి 'పాలపిట్ట'ను డిజిటల్ మస్కట్‌గా పరిచయం చేశారు. పాలపిట్ట యానిమేషన్ వీడియోల ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులకు ముఖ్యమైన సమాచారం, అవగాహన సందేశాలు, వీడియోలు వాట్సాప్‌లో పంపించబడతాయి. దీనివల్ల ప్రభుత్వ విద్యా సమాచార ప్రసారం మరింత సులభంగా, ఆకర్షణీయంగా, ప్రజలకు చేరువ అవుతుంది. సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యా రంగంలో సాంకేతికత వినియోగాన్ని మరింత విస్తరించి విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచడం, తల్లిదండ్రులతో ప్రభుత్వ అనుసంధానాన్ని బలోపేతం చేయడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజలకు చేరువైన, సమర్థవంతమైన డిజిటల్ సేవల అందింపులో తెలంగాణ మరోసారి దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. వాట్సాప్ ఆధారిత పాఠశాల విద్యా సేవల
ప్రారంభం తెలంగాణ డిజిటల్ పరివర్తన ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది.

# సమగ్ర పంటల విధానమే మేలు !

**జూన్19(ప్రజావినికిడి):**
దేశంలో పంటల విధానంపై సమగ్రత లోపించింది. రైతులు తమకు తోచిన పంటలు వేస్తున్నారు. ధరల కోసం దేబిరిస్తున్నారు. ప్రభుత్వాలు వీలైనంత మేరకు కొంటున్నాయి. వీలుకాకపోతే చేతులెత్తేస్తున్నాయి.
ముఖ్యంగా వరి, జొన్న, మక్కజొన్నలనే పండించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికే దేశంలో ధాన్యం బాగా పోగయ్యింది. డిమాండ్ ఉన్న పంటలు వేయడం, సేంద్రియం వైపు మళ్లడంలో రైతులు ఇప్పటికీ వెనకడుగు వేస్తున్నారు. దీంతో సంప్రదాయ వరి పండిస్తూ చేతులు కాల్చుకుంటున్నారు. ఈ విధానం ముందుగా పోవాలి. ప్రభుత్వాలు కూడా రైతులను చైతన్యం చేయడం లేదా, ఫలానా పంటలు వేయండి అని చెప్పడం లేదు. తెలంగాణ రైతుల పరిస్థితి తీసుకుంటే ఇదే అర్థం అవుతోంది. సన్నాలు పండించిన వారికి గిట్టుబాటు ధరలు వస్తున్నాయి. మద్దతు ధరలను మించి కొంటున్నారు. తాజాగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మార్కెట్ యార్డులో సన్న వడ్లకు డిమాండ్ పెరిగింది. వరుసగా రెండ్రోజుల నుంచి 3వేలకు పైగానే మద్దతు ధరలు దక్కుతున్నాయి. ప్రభుత్వం కూడా సన్నాలు పండించాలని, ఏడు రకాలను తాజాగా గుర్తించింది. కానీ మండలాల వారిగా రైతులతో మాట్లాడి వారిని ఒప్పించి, రైతుల పంటల విధానంలో మార్పులు తీసుకుని రావాల్సి ఉంది. ఇవన్నీ ఒక ఎత్తయితే కేంద్రం కూడా ధాన్యం మొత్తాన్ని కొనడానికి ముందుకు రావడం లేదు. టార్గెట్లు విధించి, ఆమేరకు ధాన్యం సేకరణకు రాష్ట్ర ప్రభుత్వాలకు చెబుతోంది. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండగా ఇలాగే జరిగింది. ఢిల్లీలో కూడా బిఆర్ఎస్ అధినేత, ఆనాటి సిఎం కెసిఆర్ ధర్నాకు దిగారు. అయినా నేటికీ మార్పు రాలేదు. అందువల్ల రాష్ట్రాలు తమకుతాముగా సమగ్ర పంటల విధానం అమలు చేయాలి. కేవలం ఉచిత విద్యుత్, రైతుభరోసా డబ్బులు వేస్తే సరిపోదు. ఏ పంటలు వేయాలో, వాటికి మార్కెటింగ్ ఎలా ఉంటుందో తెలియచేయాలి. ప్రభుత్వాల జోక్యం లేకుండానే రైతులు పంటలు అమ్ముకునే పరిస్థితిని తీసుకుని రావాలి.ఇక విషయానికి వస్తే ఖరీఫ్ ముంచుకొస్తున్న వేళ రబీ పంటల కొనుగోళ్లు ఇంకా సాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో పంటల కొనుగోళ్లపై కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసింది. రైతులు పండించిన చివరి గింజ వరకు కొంటామంటూ చెబుతూ వచ్చిన మంత్రులు, ఇప్పుడు ఊహించని రీతిలో ప్రకటన చేశారు. ధాన్యం, మక్కజొన్న, జొన్న, కందులు, పెసర్లు.. ఇలా పంట ఏదైనా సరే ఇక రాష్ట్ర ప్రభుత్వం తరపున పంటలు కొనుగోలు చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. కేంద్ర ప్రభుత్వం ఎంత కొనాలని చెబితే అంతే కొంటామని, అంతకుమించి గింజ కూడా ఎక్కువ కొనేది లేదని స్పష్టంచేసింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఇన్‌ఫార్మల్ క్యాబినెట్ సమావేశంలో పంటల కొనుగోళ్లపై సంచలన నిర్ణయం తీసుకున్నది. ధాన్యం, మక్కలు, జొన్నలు, కందులు, పెసర్లు ఇలా పంటల కొనుగోళ్ల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపైకి నెట్టేసింది.



రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ఏ పంటనైనా సరే కేంద్రం నిర్దేశించిన కోటా మేరకే కొనుగోలు చేస్తామని మంత్రి ఉత్తమ్ మీడియాకు చెప్పారు. పంటలకు మద్దతు ధరను కేంద్రమే నిర్ణయిస్తుంది కాబట్టి.. పంటల కొనుగోలు బాధ్యత కూడా కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. మంత్రి వ్యాఖ్యల నేపథ్యంలో ఇకపై రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయబోదనేది సుస్పష్టం. కేంద్రం కొనుగోలు చేస్తామని చెప్పిన పంటలను, కేంద్రం ఇచ్చిన కోటా మేరకే ఇక్కడ కేంద్రం ఇచ్చిన డబ్బులతో రైతుల నుంచి సేకరించి కేంద్రానికి అందిస్తుంది. అంతేగానీ ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కోటాకు మించి పంటలు ఉత్పత్తి అయితే ఆ పంటలను రాష్ట్ర ప్రభుత్వం తన సొంత నిధులతో కొనుగోలు చేయబోదు. పంటల కొనుగోళ్లలో కేంద్రం కోటా పూర్తికాగానే ఆ కేంద్రాలను మూసివేస్తుంది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంతో పాటు ఇతర పంటలు ఉన్నా ఇక నుంచి ప్రభుత్వం పట్టించుకోదు. మొత్తంగా ఇదే విషయం అర్థం అవుతోంది. ఇలాంటి సమయంలో ఏం చేయాలన్నది కూడా ప్రభుత్వం ప్రకటించాలి. ఎంతమేరకు వరి వేయాలో, అదికూడా ఏ రకం వేయాలో రైతులకు చెప్పాలి. ఏయే జిల్లాల్లో వరి వేయాలో, వేయకూడదో కూడా నిర్ణయించాలి. నిజానికి ధాన్యం సేకరణ బాధ్యత కేంద్రానిదే. కేంద్రం ఆదేశాల మేరకే రాష్ట్రాలు ధాన్యం సేకరణ చేసి, ఎఫ్‌సిఐకి అప్పగిస్తుంది. ఈ క్రమంలో ÷ాష్ట్రంలోని వివిధ పంటలను కేంద్ర ప్రభుత్వం కొంత మేరకే కొనుగోలు చేస్తుంది. ఉత్పత్తి అయిన ధాన్యంలో మూడో వంతు మాత్రమే కొంటుంది. ఇక పెసర్లు, కందులు, జొన్నలు, సన్‌ప్లవర్, సోయాబీన్ వంటి పంటలను మొత్తం ఉత్పత్తిలో 25శాతం మాత్రమే కొనుగోలు చేస్తుంది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వానికి అవసరముండి, పంట ఎక్కువగా ఉంటే మరో 5-10శాతం వరకు కొనుగోలుకు అనుమతి ఇస్తుంది. ఒత్తిడి తెచ్చినర రాష్ట్రాలకే ఈ వెసులబాటు ఉంటుంది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వం.. మక్కలను మాత్రం అసలే కొనుగోలు చేయదు. ఎంత ఉత్పత్తి అయినా సరే ఒక్క గింజ కూడా కొనుగోలు చేయదు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం తన కోటా కింద కొనుగోలు చేయగా మిగిలిన పంటలను కొనుగోలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. కేంద్రం తన కోటా మేరకు కొనుగోలు చేసిన తర్వాత మిగిలిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు నిరాకరిస్తే రైతులు ఏం కావాలన్నది ఆలోచన చేయాలి. అందువల్ల పంటల విధానం అమల్లోకి రావాలి. ఏయే పంటలు వేయాలో, ఎంత విస్తీర్ణంలో వేయాలో ప్రభుత్వం నిర్ణయించాలి. అందుకు తగ్గట్లుగా ఎరువుల,విత్తనాలు సరఫరాచేసి, ఆయా పంటలనే ప్రోత్సహించడం ద్వారా సంక్షోభాన్ని అధిగమించవచ్చు.

# మైనర్ల డ్రైవింగ్‌ను క్షమించేది లేదు

**స్కూల్ పిల్ల భద్రతపై యాజమాన్యాలదే బాధ్యత -స్కూల్ యాజమాన్యాలతో భేటీఓ సిపి సజ్జన్నార్**

**హైదరాబాద్,జూన్19(ప్రజావినికిడి):**
మైనర్లు డ్రైవింగ్ చేస్తే అస్సలు క్షమించమని హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 'స్కూల్ పిల్లల భద్రత'పై స్కూల్ యాజమాన్యాలు, సంబంధిత శాఖలతో ట్రాఫిక్ పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సిటీ పరిధిలో 3500లకు పైగా స్కూల్స్ ఉన్నాయని, వీటిలో 12 లక్షలకు పైగా విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. సేఫ్ స్కూల్ ఎన్విరాన్మెంట్ క్రియేట్ చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పాటించడం అన్నది అలవాటుగా మారాలని సూచించారు. విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదని.. సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యమని సీపీ స్పష్టం



చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో స్కూల్ బస్సు డ్రైవర్లు పట్టుబడుతున్నారని తెలిపారు. విద్యార్థులు స్కూల్‌కు ఏ విధంగా వస్తున్నారనే దానిపై స్కూల్ యాజమాన్యం వద్ద పూర్తి రూట్‌మ్యాప్ ఉండాలన్నారు. పిల్లలు పాఠశాలకు వస్తున్నారంటే.. ఏం జరిగినా స్కూల్ యాజమాన్యానిదే బాధ్యత అని తేల్చిచెప్పారు. స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్స్‌పై నిఘా ఉంచాలని సీపీ సూచించారు. ట్రాఫిక్ వాలంటీర్లు, మార్షల్స్‌ను విద్యాసంస్థలు నియమించుకోవాలని అన్నారు. పిల్లలు తెలిసీ తెలియక నేరాల్లో ఇన్వాల్వ్ అవుతున్నారని.. పిల్లలపై టీచర్స్, పేరెంట్స్ పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. స్కూల్ పరిసరాల్లో ఖచ్చితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరమని... అలాంటి వాటిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 45 మంది విద్యార్థులు యాక్సిడెంట్లో చనిపోతున్నారని, యాక్సిడెంట్లు మర్డర్ల కంటే ప్రమాదకరమన్నారు. అందుకే స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సీపీ సజ్జనార్ వెల్లడించారు.

# మెకెదాటు డ్యామ్ నిర్మాణం కుదరదు

## కావేరి డెల్టా రైతులకు తీరని నష్టం

## కర్నాటక తీరుకు నిరసనగా తమిళ అసెంబ్లీలో తీర్మానం

**చెన్నై,జూన్19(ప్రజావినికిడి):**
కర్ణాటక ప్రభుత్వం కావేరీ నదిపై మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణానికి చేస్తున్న ప్రయత్నాలను తమిళనాడు ప్రభుత్వం వ్యతిరేకించింది. మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. డ్యామ్ నిర్మాణంతో కావేరి డెల్టా రైతులకు తీవ్ర-నష్టం కలుగుతుందని తమిళనాడు



ప్రభుత్వం ఆరోపిస్తోంది. గత నెలలో తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన సందర్భంగా మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణాన్ని అడ్డుకోవాలని వినతి పత్రం సమర్పించారు. కావేరి నిర్వాహక మండలిలో సభ్యులుగా ఉన్న రాష్ట్రాల ఆమోదం లేకుండా మేకెదాటు ప్రాజెక్టును చేపట్టడానికి వీలులేదని, ఈ విషయమై కేంద్ర జలశక్తి శాఖకు, కేంద్ర నీటి వనరులకు శాఖకు ఆదేశాలివ్వాలని మోదీని కోరారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య వివాదానికి దారి తీసిన మేకెదాటు ప్రాజెక్ట్‌పై తమిళనాడు అసెంబ్లీలో కీలక తీర్మానం జరిగింది. మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి విజయ్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కర్ణాటక ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్ట్ కావేరి నదీ జలాల వివాదాల ట్రిబ్యునల్ తుది అవార్డుతో పాటు.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పూర్తిగా ఉల్లంఘిస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పర్యావరణ, సాంకేతిక అనుమతులు సహా ప్రాజెక్టుకు సంబంధించిన ఎలాంటి అనుమతులూ ఇవ్వొద్దని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి కాంగ్రెస్, వీసీకే, ఇతర పార్టీలు మద్దతు తెలిపాయి.

# దేశీయ మార్కెట్లో బంగారం ధరలు పతనం

## పదిగ్రాములపై 3వేలకు పైగా దిగివచ్చిన ధరలు



**న్యూఢిల్లీ,జూన్19(ప్రజావినికిడి):** దేశీయ మార్కెట్లో బంగారం, వెండి ధరలు దిగొచ్చాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతలు చల్లారడం, చమురు ధరలు పడిపోవడం వంటి పరిణామాలతో ఈ లోహాలకు డిమాండ్ తగ్గింది. దీంతో వీటి ధరలు కాస్తా తగ్గుముఖం పట్టాయి. హైదరాబాద్ మార్కెట్‌లో శుక్రవారం 24 క్యారెట్ల మేలిమి 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,49,270గా ఉంది. క్రితం రోజుతో పోలిస్తే దాదాపు రూ.3000కు పైనే తగ్గింది. ఇక, కేజీ వెండి ధర రూ.2.37లక్షలు పలికింది. వెండి ధర ఒక్క రోజే రూ.8,600 తగ్గడం గమనార్హం. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఈ లోహాల ధరలు దిగొచ్చాయి. ఔన్సు పుత్తడి ధర 4,139 డాలర్లు, ఔన్సు వెండి ధర 63.85 డాలర్లుగా ఉంది. కమొడిటీ ఎక్స్ఛేంజీ మార్కెట్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ ధర రూ. 1.46 లక్షలకు పడిపోయింది. సిల్వర్ ఫ్యూచర్స్ ధర రూ.2.30లక్షలుగా కొనసాగుతోంది. అమెరికా-ఇరాన్ యుద్ధం ముగియడం, ఫెడ్ ప్రకటనతో అంతర్జాతీయ మార్కెట్లు కోలుకున్నాయి. అటు డాలర్‌తో పోలిస్తే మన కరెన్సీ రూపాయి విలువ కూడా బలపడుతోంది. చమురు ధరలు యుద్ధం మునుపటి స్థితికి దిగొస్తున్నాయి. ఈ కారణాలు బంగారం, వెండి ధరలపై ప్రభావం చూపిస్తున్నాయని బులియన్ విశ్లేషకులు చెబుతున్నారు. అటు దేశీయంగానూ కొనుగోళ్లు తగ్గడం కూడా వీటి ధరల పతనానికి కారణమవుతున్నట్లు పేర్కొంటున్నారు.

# వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకి బెయిల్ మంజూరు



**హైదరాబాద్ జూన్19(ప్రజావినికిడి):**
హైదరాబాద్ శివారు గండిపేటలో కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా, ఫేక్ జీవో కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడికి రంగారెడ్డి జిల్లా కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులు మూడు రోజుల పాటు ఆయనను కస్టడీలోకి తీసుకుని విచారించారు. కస్టడీ ముగిసిన అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం బెయిల్ ఇస్తూ తీర్పునిచ్చింది.విచారణ సమయంలో, బ్రహ్మనాయుడు కస్టడీలో ఏ ప్రశ్నకు సరైన సమాధానాలు చెప్పలేదని, దర్యాప్తునకు ఆశించిన స్థాయిలో సహకరించలేదని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే, కస్టడీ గడువు ముగిసినందున ఆయన బెయిల్‌కు అర్హుడేనని బొల్లా న్యాయవాదులు వాదించారు.
ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం... ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. రూ. 20 వేల చొప్పున ఇద్దరు పూచీకత్తులు (ష్యూరిటీలు) సమర్పించాలని ఆదేశించింది. అలాగే, ప్రతి 15 రోజులకు ఒకసారి నార్సింగి పోలీస్ స్టేషన్‌లో వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని, కేసు విచారణను లేదా సాక్షులను ఎలాంటి పరిస్థితుల్లోనూ ప్రభావితం చేయకూడదని కోర్టు స్పష్టమైన షరతులు విధించింది.

# డీఎస్సీ అవకతవకలు, అమరావతి నిర్మాణ వ్యయంపై సీబీఐ దర్యాప్తు జరగాలి: వైవీ సుబ్బారెడ్డి

**ఒక్కో పోస్టును రూ. 10 నుంచి 15 లక్షలకు అమ్ముకున్నారన్న సుబ్బారెడ్డి**

**వేలాది మంది మెరిట్ విద్యార్థులు నష్టపోయారని ఆవేదన**

**అమరావతిలో చదరపు అడుగుకు రూ. 20,500 ఖర్చు చేస్తున్నారని విమర్శ**



**జూన్19(ప్రజావినికిడి):**
ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల నిర్వహించిన డీఎస్సీ నియామకాల్లో భారీగా అక్రమాలు జరిగాయని, కూటమి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు అవినీతిమయంగా మారాయని వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి ఆరోపించారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఏపీలో జరుగుతున్న అవినీతి, శాంతిభద్రతల క్షీణతపై కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. డీఎస్సీ నియామకాల్లో అర్హులైన నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని, దీనిపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో లేదా సీబీఐ చేత సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.
డీఎస్సీ పరీక్షల నిర్వహణలో పేపర్ లీకేజీ జరిగిందని వైవీ సుబ్బారెడ్డి ఆరోపించారు. ఒక్కో పోస్టును రూ. 10 లక్షల నుండి రూ. 15 లక్షల వరకు అమ్ముకున్నారని, స్పోర్ట్స్ కోటా పేరుతో అనర్హులకు ఉద్యోగాలు కట్టబెట్టారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసిన వారికి, వారి సానుభూతిపరులకే ఔట్‌సోర్సింగ్, ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చుకున్నారని విమర్శించారు. దీనివల్ల వేలాది మంది మెరిట్ విద్యార్థులు నష్టపోయారని, దీనికి సంబంధించిన ఆధారాలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని ఆయన పేర్కొన్నారు.రాజధాని అమరావతి నిర్మాణం పేరుతో పెద్ద ఎత్తున నిధుల లూటీ జరుగుతోందని వైవీ సుబ్బారెడ్డి ధ్వజమెత్తారు. "కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఒక చదరపు అడుగు నిర్మాణానికి రూ. 5,000 లోపే ఖర్చు చేస్తుంటే.. కూటమి ప్రభుత్వం అమరావతిలో చదరపు అడుగుకు ఏకంగా రూ. 20,500 అంచనా వ్యయం చూపిస్తోంది. దేశంలోని ఏ ప్రధాన నగరంలోనూ ఈ స్థాయి నిర్మాణ ఖర్చులు లేవు. అలాగే, జాతీయ రహదారుల సంస్థ కిలోమీటర్ రోడ్డు నిర్మాణానికి రూ. 20 కోట్లు ఖర్చు పెడుతుంటే... ఏపీ ప్రభుత్వం మాత్రం అమరావతిలో కిలోమీటర్‌కు రూ. 58 కోట్లు కేటాయించింది. రూ. 2 లక్షల కోట్ల ప్రజాధనాన్ని తమకు అనుకూలమైన రియల్ ఎస్టేట్ సంస్థల ప్రయోజనాల కోసం దోచిపెడుతున్నారు" అని దుయ్యబట్టారు. ఈ భూముల కేటాయింపులు, వ్యయాలపై కూడా సీబీఐ విచారణ జరగాలన్నారు.

# జిమ్‌లపై పోలీసుల దాడులు

## శరీరాకృతి కోసం స్టెరాయిడ్స్ వినియోగం

**హైదరాబాద్,జూన్19(ప్రజావినికిడి):** నగరంలోని పలు జిమ్‌లపై ఏసీపీ ఆకస్మిక తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇటీవల జిమ్‌లలో వరుసగా యువకులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనల నేపథ్యంలో పోలీసులు రంగంలోకి దిగారు. శరీరాకృతి కోసం స్టెరాయిడ్లను విచక్షణారహితంగా వాడటం వల్ల తీవ్రమైన గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. దీంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు హైదరాబాద్‌లోని పలు జిమ్‌లలో వరుసగా తనిఖీలు చేస్తున్నారు. శుక్రవారం కుల్సుంపురా, టప్పాచబుత్ర, గుడిమల్కాపూర్ ప్రాంతాల్లోని జిమ్‌లలో పోలీసుల ముమ్మరంగా సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో శరీరాకృతి కోసం యువత యధేచ్ఛగా స్టెరాయిడ్ ఇంజెక్షన్లు, మాత్రలు వాడుతున్నట్లు గుర్తించారు. జిమ్‌లలో యువకులను కలిసిన ఏసీపీ.. స్టెరాయిడ్ల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. షార్ట్‌కట్ పద్ధతులను వదిలి, సహజ పద్ధతుల్లోనే ఫిట్‌నెస్ సాధించాలని యువతకు పోలీసులు సూచనలు చేస్తున్నారు.



# టీమ్ ఇండియాకు ధోని లాంటి మెంటార్ కావాలి!

భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ లక్ష్యంగా మాజీ పేసర్ ఎస్. శ్రీశాంత్ చేసిన కొన్ని ఘాటు వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ప్రస్తుతం ఉన్న టీమ్ ఇండియా సెటప్‌కు గౌతమ్ గంభీర్ కంటే ఎంఎస్ ధోని లాంటి వ్యక్తి అవసరమని శ్రీశాంత్ అభిప్రాయపడ్డాడు. టీమ్ ఇండియాకు ప్రస్తుతం ఆటగాళ్లు మనస్ఫూర్తిగా గౌరవించే ఒక మార్గదర్శకుడు కావాలని, అంతేగానీ "ఆటగాళ్ల వెనుక మాట్లాడేవాడు" లేదా టీవీల్లో ప్రశంసల కోసం ప్రాకులాడే వ్యక్తి కాదని గంభీర్‌ను ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు గుప్పించాడు. కాగా, ఈ పూర్తి ఇంటర్వ్యూ ఇంకా విడుదల కావాల్సి ఉంది. ఇటీవల న్యూజిలాండ్, సౌతాఫ్రికా వంటి జట్లతో స్వదేశంలో జరిగిన టెస్ట్ మ్యాచ్‌ల్లో భారత్ ఎందుకు ఇబ్బంది పడిందనే ప్రశ్న శ్రీశాంత్‌కు ఎదురవగా.. ఆ ప్రశ్నను మధ్యలోనే అడ్డుకుంటూ.. "అప్పుడు కోచ్ ఎవరు" అని ఎదురుప్రశ్న వేశాడు. ఆటగాళ్ల ఎంపికకు సంబంధించిన సమస్యలపై స్పందిస్తూ.. దీనికంతటికీ గంభీరే కారణమన్నట్లుగా మాట్లాడాడు. "ముందు కోచ్‌ను మార్చండి. భారత్‌కు ఇప్పుడు కావాల్సింది కోచ్ కాదు, ఒక మంచి మెంటార్" అని శ్రీశాంత్ స్పష్టం చేశాడు. ఒక షో సజావుగా సాగడానికి డైరెక్టర్ ఎంత ముఖ్యమో, జట్టుకు కోచ్ కూడా అంతే ముఖ్యమని చెబుతూనే.. తనకు సాధారణంగా కోచ్‌లపై ఎలాంటి వ్యతిరేకత లేదని, కానీ అంతర్జాతీయ జట్లకు సాంప్రదాయ కోచ్‌ల కంటే మెంటార్ల అవసరమే ఎక్కువగా ఉంటుందని అభిప్రాయపడ్డాడు. గంభీర్ అనుసరిస్తున్న కోచింగ్ విధానం ఆటగాళ్లపై తీవ్రమైన ఒత్తిడిని పెంచుతోందని శ్రీశాంత్ ఆందోళన వ్యక్తం చేశాడు. ఫెయిల్ అయితే జట్టు నుంచి తీసేస్తామనే భయాన్ని కల్పించి, ఆటగాళ్లను ఒక కఠినమైన వ్యవస్థలోకి నెట్టే కోచ్ జట్టుకు అవసరం లేదని అన్నాడు. దీనికి ఉదాహరణగా ఎంఎస్ ధోనిని ప్రస్తావిస్తూ.. ధోని ఎప్పుడూ అలా వ్యవహరించలేదని చెప్పాడు. "జనాలు ఏమైనా చెప్పుకోవచ్చు.. కానీ ధోని ఆలోచనా విధానం, అతను ఆటగాళ్లలో నింపిన ఆత్మవిశ్వాసమే జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాయి" అని శ్రీశాంత్ గుర్తుచేశాడు. భారత్ టీ20 ప్రపంచకప్ గెలవడంలో గంభీర్‌కు మితిమీరిన క్రెడిట్ ఇవ్వడం సరికాదని శ్రీశాంత్ వాదించాడు. "మైదానంలో చెమటోడ్చి ఆడేది ఆటగాళ్లు, కాబట్టి ఆ గుర్తింపు, క్రెడిట్ వారికే దక్కాలి" అని అన్నాడు. ప్రపంచకప్ విజయాన్ని ప్రస్తావిస్తూ.. ఆటగాళ్ల ప్రదర్శనే అక్కడ అత్యంత కీలకమని చెప్పాడు. "ఒకవేళ సంజూ శాంసన్ రాణించకపోయినా, సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ సరిగ్గా చేయకపోయినా, లేదా సమయానికి బౌలింగ్ మార్పులు జరగకపోయినా మనం గెలిచేవాళ్లమా మైదానంలోకి వచ్చి కోచ్ ఏమైనా నిర్ణయాలు తీసుకున్నాడా" అంటూ శ్రీశాంత్ ఘాటుగా ప్రశ్నించాడు. 2013 స్పాట్ ఫిక్సింగ్‌లో శ్రీశాంత్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ధోని వల్లే శ్రీశాంత్ కెరీర్ నాశనం అయ్యిందంటూ కామెంట్స్ కూడా వినిపించాయి. అయితే ఇప్పుడు శ్రీశాంత్ ధోనిపై ప్రశంసలు కురిపించడం కాస్త విచిత్రంగానే ఉంది.

# హర్షిత్ రాణా రీ-ఎంట్రీ..!



ఇండియా ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణాకు సంబంధించిన ఒక బిగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. అఫ్గానిస్తాన్‌తో శనివారం చెన్నైలో జరగబోయే లాస్ట్ వన్డే మ్యాచ్ కోసం అతన్ని ఇండియన్ క్రికెట్ టీమ్ స్క్వాడ్‌లోకి సెలెక్ట్ చేశారు. త్రీ-మ్యాచ్ వన్డే సిరీస్‌లో ఫస్ట్ రెండు మ్యాచ్‌లు గెలిచిన ఇండియా ఆల్రెడీ 2-0 తో సిరీస్ కైవసం చేసుకుంది. ఇప్పుడు క్లీన్‌స్వీప్ టార్గెట్‌గా పెట్టుకున్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆర్మీకి హర్షిత్ రాణా రాక మరింత బలాన్ని ఇచ్చింది. టీ20 వరల్డ్ కప్ 2026 కు ముందు ముంబైలో సౌతాఫ్రికాతో జరిగిన వార్మప్ మ్యాచ్ టైమ్‌లో హర్షిత్ మోకాలి గాయానికి గురయ్యాడు. దీంతో ఆ మెగా టోర్నమెంట్‌తో పాటు కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఐపీఎల్ కు కూడా కంప్లీట్‌గా దూరమయ్యాడు. గాయం తర్వాత హర్షిత్ రాణా చాలా రోజులు క్రికెట్‌కు దూరంగా ఉండాల్సి వచ్చింది. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జశీజు) లో చేరిన హర్షిత్, అక్కడ తన రిహాబిలిటేషన్‌ను సక్సెస్ ఫుల్ గా కంప్లీట్ చేసుకున్నాడు. పూర్తి ఫిట్‌నెస్ సాధించిన తర్వాత చెన్నై వేదికగా అఫ్గానిస్తాన్‌తో జరిగే మ్యాచ్ కోసం టీమ్‌తో జాయిన్ అయ్యాడు. "బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ పూర్తి చేసుకున్న హర్షిత్ రాణా చెన్నైలో వన్డే స్క్వాడ్‌తో కలిశాడు" అని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా ఒక మీడియా రిలీజ్ లో స్పష్టం చేశారు. 24 ఏళ్ల హర్షిత్ రాణా ఇండియా తరఫున ఇప్పటివరకు 14 వన్డేలు ఆడి 27.38 యావరేజ్, 6.21 ఎకానమీ రేట్‌తో 16 వికెట్లు పడగొట్టాడు. ఈ ఏడాది జనవరిలో న్యూజిలాండ్‌తో జరిగిన హోమ్ టీ20ఐ సిరీస్‌లో అతను లాస్ట్ టైమ్ ఇండియా జెర్సీలో కనిపించాడు. అయితే గాయం నుంచి కోలుకున్న వెంటనే అతనికి సెలెక్టర్లు వరుస ఛాన్సులు ఇస్తున్నారు. అఫ్గాన్ మ్యాచ్‌తో పాటు రాబోయే ఐర్లాండ్, ఇంగ్లాండ్ టూర్లలో ఆడే ఇండియా స్క్వాడ్‌లో కూడా హర్షిత్‌కు ప్లేస్ దక్కింది. ఈ రెండు టూర్లలో ఇండియా మొత్తం ఏడు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న హర్షిత్ రాణా చేపాక్ పిచ్‌పై ఎలాంటి ఇంపాక్ట్ చూపిస్తాడనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. సిరీస్ ఆల్రెడీ ఇండియా సొంతం అవ్వడంతో లాస్ట్ వన్డేలో బెంచ్ ప్లేయర్లకు ఛాన్స్ ఇచ్చే యోచనలో మేనేజ్మెంట్ ఉంది. చెన్నై మ్యాచ్ కోసం బీసీసీఐ అనౌన్స్ చేసిన అప్‌డేటెడ్ స్క్వాడ్ చూస్తే.. శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబే, యశస్వి జైస్వాల్, హర్షిత్ రాణా ఉన్నారు. స్పిన్‌కు సపోర్ట్ చేసే చెన్నై పిచ్‌పై అఫ్గాన్‌ను క్లీన్‌స్వీప్ చేసి సిరీస్‌ను పర్ఫెక్ట్‌గా ముగించాలని టీమిండియా ప్లాన్ చేస్తోంది.

# టోర్నీ మొత్తానికి దూరమైన శ్రేయాంక పాటిల్

### - జట్టులోకి రానున్న లెగ్ స్పిన్నర్ ప్రేమా రావత్

మహిళల టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. జట్టు ప్రధాన స్పిన్నర్ శ్రేయాంక పాటిల్ చీలమండ గాయంతో ఈ టోర్నీ మొత్తానికి దూరమైంది. ఆమె స్థానంలో ప్రేమా రావత్‌ను జట్టులోకి తీసుకున్నారు. నెదర్లాండ్స్‌తో జరిగిన గత మ్యాచ్‌లో బంతిని అడ్డుకునే ప్రయత్నంలో శ్రేయాంక పాటిల్ కుడి చీలమండకు తీవ్ర గాయమైంది. తీవ్ర నొప్పితో బాధపడిన ఆమె కనీసం నడవలేకపోవడంతో స్ట్రెచర్ సాయంతో స్టేడియం బయటకు తీసుకెళ్లారు. హుటాహుటిన ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అయితే ఈ టెస్ట్‌ల్లో ఆమె చీలమండ స్నాయువు చిరిగిపోయినట్లు తేలింది. ఫలితంగా ఆమె ఈ టోర్నీ మొత్తానికి దూరమైంది. ఈ విషయాన్ని ధ్రువీకరిస్తూ ఐసీసీ ప్రకటనను విడుదల చేసింది. 'ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026 'ఈవెంట్ టెక్నికల్ కమిటీ' భారత జట్టులో శ్రేయాంక పాటిల్ స్థానాన్ని ప్రేమ రావత్‌తో భర్తీ చేయడానికి ఆమోదం తెలిపింది. బుధవారం నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు శ్రేయాంక కుడి మడమకు గాయం కావడంతో ఆమె ఈ టోర్నీ నుంచి తప్పుకుంది. ఈ నేపథ్యంలో ఆమె స్థానంలో రావత్‌ను జట్టులోకి తీసుకున్నారు.' అని ఐసీసీ తన అధికారిక ప్రకటనలో పేర్కొంది. గతంలో చేతి వేలికి ఫ్రాక్చర్ కావడం వల్ల 2024 ప్రపంచకప్‌కు దూరమైన 23 ఏళ్ల శ్రేయాంక పాటిల్.. ఇప్పటి వరకు 24 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 29 వికెట్లు తీసింది. శ్రేయాంక పాటిల్ స్థానంలో జట్టులోకి వచ్చిన ప్రేమా రావత్.. ఉత్తరాఖండ్‌కు చెందిన ఒక లెగ్ స్పిన్నర్. వుమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఆర్సీబీకి ప్రాతినిథ్యం వహిస్తుంది.



# 2027 వన్డే ప్రపంచకప్‌లో ఇషాన్ ఖాయం: గవాస్కర్

అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన రెండో వన్డేలో 125 పరుగులతో చెలరేగిన వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్‌పై క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ప్రశంసలు కురిపించారు. ప్రస్తుత ఫామ్ చూస్తుంటే వన్డే ప్రపంచకప్ 2027 కోసం ఇషాన్‌కు అప్పుడే దక్షిణాఫ్రికా వీసా దొరికినట్లు అనిపిస్తోందని, అతడిని జట్టు నుంచి తప్పించడం అసాధ్యమని గవాస్కర్ జోస్యం చెప్పారు. ఇంగ్లాండ్ మాజీ స్పిన్నర్ గ్రేమ్ స్వాన్ సైతం ఇషాన్ బ్యాటింగ్ శైలిని కొనియాడాడు.

టీమిండియా వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ .. ఇటీవల దుమ్మురేపుతున్నాడు. ఐపీఎల్ 2025లో అద్భుత ప్రదర్శనతో టీమిండియా తరఫున కమ్‌బ్యాక్ ఇచ్చిన ఈ లెఫ్ట్ హ్యాండర్.. ప్రస్తుతం భారత జట్టులో కీలక ఆటగాడిగా మారిపోయాడు.

# ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి పంత్ రీఎంట్రీ!

లక్నో సూపర్ జెయింట్స్ సారథ్య బాధ్యతలు కోల్పోయిన రిషభ్ పంత్ తిరిగి తన పాత ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో రిషభ్ పంత్ సారథ్యంలోని లక్నోసూపర్ జెయింట్స్ పేలవ ప్రదర్శన కనబర్చిన సంగతి తెలిసిందే. 14 మ్యాచ్‌లకు 4 మాత్రమే గెలిచిన లక్నో పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగుస్థానంలో నిలిచింది. ఈ సీజన్ ముగిసిన వెంటనే సారథ్య బాధ్యతల నుంచి రిషభ్ పంత్ తప్పుకున్నాడని, అతనే ఈ నిర్ణయం తీసుకున్నాడని లక్నో సూపర్ జెయింట్స్ ప్రకటించింది. లక్నో జట్టులో చేరిన తర్వాత రిషభ్ పంత్ వ్యక్తిగత ప్రదర్శన కూడా దెబ్బతిన్నది. లక్నో ఫ్రాంచైజీ వర్గాలు కూడా రిషభ్ పంత్ ఆట పట్ల అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే రిషభ్ పంత్ తన పాత ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్ వైపు చూస్తున్నాడని టైమ్స్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ఇప్పటికే ఈ విషయంపై లక్నో ఓనర్ సంజీవ్ గోయెంకాను వివరణ కోరామని, ఆయన ఇంకా స్పందించలేదని తమ కథనంలో రాసుకొచ్చింది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రిషభ్ పంత్ గుర్తింపు పొందాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో అతన్ని లక్నో సూపర్ జెయింట్స్ రూ.27 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. అయితే అత్యధిక ప్రైజ్ ట్యాగ్ ఒత్తిడినో లేక మరే కారణమో తెలియదు కానీ రెండు సీజన్లలో రిషభ్ పంత్ తీవ్రంగా నిరాశపర్చాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో 269, ఐపీఎల్ 2026 సీజన్‌లో 312 పరుగులు మాత్రమే చేశాడు. బ్యాటర్‌గా విఫలమైన అతను కెప్టెన్‌గానూ తడబడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్ మధ్యలోనే అతన్ని సారథ్య బాధ్యతల నుంచి తప్పించాలనే డిమాండ్లు వినిపించాయి. లీగ్ ఆరంభంలో రిషభ్ పంత్‌ను సంజీవ్ గోయెంకా మందలించడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ పరిణామాల నేపథ్యంలోనే రిషభ్ పంత్ లక్నో సూపర్ జెయింట్స్‌ను వీడేందుకు సిద్ధమయ్యాడనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్‌కు రీఎంట్రీ ఇచ్చినా సారథిగా కొనసాగేందుకు రిషభ్ పంత్ సుముఖంగా లేదని, కేఎల్ రాహుల్‌ను సారథిగా నియమించేందుకు ఫ్రాంచైజీ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లోనే ఈ నిర్ణయం తీసుకుంటారని ప్రచారం జరిగినా.. అది జరగలేదు. ఐపీఎల్ 2027 సీజన్‌లో కేఎల్ రాహుల్ ఢిల్లీని నడిపించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ఢిల్లీ క్యాపిటల్స్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్.. లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో చేరేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు రూ.13.25 కోట్ల భారీ ధరకు కుల్దీప్ యాదవ్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రిటైన్ చేసుకుంది. ఐపీఎల్ 2022లో ఢిల్లీలో చేరిన కుల్దీప్.. 21 వికెట్లతో సత్తా చాటాడు. కానీ ఆ తర్వాత 10, 16, 15, 10 వికెట్లతో నిరాశపర్చాడు. కుల్దీప్ యాదవ్‌ను వదులుకునేందుకు ఢిల్లీ కూడా సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది.



# ఐపీఎల్ 2027 షెడ్యూల్ లో మార్పు!



తీవ్రమైన ఎండలు, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఐపీఎల్ 2027 షెడ్యూల్‌లో కీలక మార్పులు చేయాలని బీసీసీఐ భావిస్తోంది. టోర్నీని రెండు వారాలు ముందే, అంటే మార్చి 10 నుంచి మే 15 మధ్య నిర్వహించేందుకు చర్చలు జరుగుతున్నాయని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. అయితే ఐపీఎల్ మ్యాచ్‌ల సంఖ్యను 74 నుంచి 94కు పెంచే ఆలోచన ప్రస్తుతానికి లేదని, అంతర్జాతీయ ద్వైపాక్షిక సిరీస్‌ల వల్ల రెండు నెలల విండోను విస్తరించడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ).. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) షెడ్యూల్‌లో కీలక మార్పు చేయాలని భావిస్తోంది. 2027 సీజన్ నుంచి టోర్నమెంట్‌ను కాస్త ముందుగానే ప్రారంభించాలని యోచిస్తోంది. ఎండలు, తీవ్రమైన వాతావరణ పరిస్థితుల వల్ల ఆటగాళ్లు, అభిమానులు ఇబ్బంది పడటంతో పాటు.. మ్యాచ్ నిర్వహణ కూడా కష్టంగా మారుతోందని బీసీసీఐ భావిస్తోందట. అందుకే కాస్త ముందుగానే సీజన్ ప్రారంభించాలని యోచిస్తున్నట్లు సమాచారం. సాధారణంగా అయితే మార్చి చివరి నుంచి మే చివరి వరకు ఉండే ఐపీఎల్ షెడ్యూల్ ఉంటుంది. ఐపీఎల్ 2026 షెడ్యూల్ సైతం.. మార్చి 28న మొదలై, మే 31 వరకు కొనసాగింది. దానిని ఇకపై మార్చి 10 నుంచి మే 15 మధ్యకు మార్చేందుకు చర్చలు జరుగుతున్నాయని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు. అన్నీ అనుకున్నట్లు సాగితే 2027 ఐపీఎల్ సీజన్.. మార్చి రెండో వారంలోనే ప్రారంభమయ్యే అవకాశం ఉంది. దేశంలోని అనేక ప్రాంతాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, రుతుపవనాల రాకకు ముందు కురిసే వర్షాల కారణంగా ఐపీఎల్‌లో చివరి మ్యాచ్‌లు ప్రభావితం అవుతున్నాయని దేవజిత్ సైకియా పేర్కొన్నారు. "ఈ సంవత్సరం ఐపీఎల్ మార్చి 28న మొదలై మే 31 నాటికి ముగిసింది. అయితే, మే 15 తర్వాత టోర్నమెంట్ చివరి దశలో వర్షాలు పడే లేదా రుతుపవనాల సీజన్ మొదలయ్యే అవకాశం ఉందనే ఆందోళన ఉంది. మరోవైపు, తీవ్రమైన వేడి వాతావరణం ఆటగాళ్లకు గానీ, ప్రేక్షకులకు గానీ అనుకూలంగా ఉండదు. అందుకే టోర్నీని 2 వారాలు ముందే ప్రారంభించాలని బోర్డు భావిస్తోంది. దీనిపై ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌లో చర్చ జరుగుతోంది" అని బీసీసీఐ కార్యదర్శి తెలిపారు. "ప్రస్తుతానికైతే ఐపీఎల్‌లో మ్యాచ్‌ల సంఖ్య పెంచడం అనేది సాధ్యం కాదు. 74 మ్యాచ్‌ల ఫార్మాట్‌ను విస్తరించే ప్రణాళికలు ఇప్పుడు లేదు. ఎందుకంటే వివిధ దేశాల నుంచి వచ్చే ఆటగాళ్లకు సంబంధించిన అనేక అంశాలను మనం పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఎంతో కష్టపడితేనే ఐపీఎల్ కోసం రెండు నెలల విండో దొరుకుతోంది. అంతకుమించి ఎక్కువ సమయం కేటాయించడం అనేది చాలా కష్టం. ఎందుకంటే ఇతర దేశాలు కూడా ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడాల్సి ఉంటుంది. బట్టి, మ్యాచ్‌ల సంఖ్యను 74 నుంచి 94కు పెంచే విషయంపై ప్రస్తుతం ఎలాంటి చర్చా జరగట్లేదు" అని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు.

# బాలయ్య సినిమాలో కాజల్.. ఫస్ట్ లుక్ విడుదల




నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'చబీదీఖ111' నుంచి ఒక అదిరిపోయే అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోందని టీమ్ అఫీషియల్‌గా అనౌన్స్ చేసింది. అంతేకాదు, ఈరోజు కాజల్ బర్త్‌డే సందర్భంగా ఆమె ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు.ఎప్పుడూ అల్ట్రా గ్లామరస్‌గా కనిపించే కాజల్.. ఈ పోస్టర్‌లో పక్కా డీసెంట్ అండ్ ఇంటెన్సివ్ లుక్‌లోకి మారిపోయింది. నీలిరంగు గళ్ళ చీర, కళ్లద్దాలు పెట్టుకుని, జుట్టు ముడివేసి ఒక పవర్‌ఫుల్ ప్రభుత్వ అధికారిణిలాగా లేదా ఒక సీరియస్ లాయర్ లాగా కనిపిస్తోంది. ఆమె వెనుక ఉన్న పాత రోజుల నాటి ఆఫీస్ సెటప్, టేబుల్‌పై ఉన్న ఫైళ్లు చూస్తుంటే.. బాలయ్య సినిమాలో కాజల్ క్యారెక్టర్‌కు చాలా వెయిట్ ఉందని అర్థమవుతోంది.

గతంలో బాలయ్య-గోపీచంద్ మలినేని కాంబోలో వచ్చిన 'వీరసింహారెడ్డి' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టించిందో మనకు తెలిసిందే. ఇప్పుడు అదే కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో అంచనాలు ఆకాశంలో ఉన్నాయి. ఈ భారీ యాక్షన్ డ్రామాను వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఎక్కడా రాజీ పడకుండా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.

# లవ్ గురూగా మారిన రాజమాత..

## రమ్యకృష్ణ హోస్ట్‌గా డేటింగ్ రియాలిటీ షో!




రాజమాత శివగామిగా పాన్ ఇండియా స్థాయిలో మెప్పించిన సీనియర్ నటి రమ్యకృష్ణ సరికొత్త అవతారంలో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమయ్యారు. లవ్ ఫెయిల్ అయిన వారి కోసం ఆమె 'లవ్ గురూ'గా మారి సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించబోతున్నారు.

ప్రముఖ నిర్మాణ సంస్థ 'బానిజే ఏషియా' సరికొత్త కాన్సెప్ట్‌తో రూపొందిస్తున్న తమిళ డేటింగ్ రియాలిటీ షో 'సెకండ్ లవ్'కు రమ్యకృష్ణ హోస్ట్‌గా వ్యవహరించనున్నారు. ఈ షో త్వరలోనే ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'జియో హాట్‌స్టార్'లో స్ట్రీమ్ కానుంది.జీవితంలో ప్రేమ విఫలమై, బ్రేకప్ లేదా విడాకులతో బాధపడుతూ ఒంటరిగా ఉన్న 12 మంది సింగిల్స్ (యువతీ యువకులు) ఈ షోలో కంటెస్టెంట్లుగా పాల్గొంటారు. గత చేదు జ్ఞాపకాలను మర్చిపోయి, తమ జీవితంలో రెండోసారి ప్రేమను వెతుక్కునేందుకు ఈ షో వారికి ఒక వేదిక కానుంది. ఒకే విల్లాలో ఉండే ఈ కంటెస్టెంట్లు రకరకాల టాస్కులు, భావోద్వేగపూరితమైన చర్చల ద్వారా ఒకరినొకరు అర్థం చేసుకుంటారు.

హోస్ట్‌గా రమ్యకృష్ణ ఈ 12 మంది కంటెస్టెంట్ల భావోద్వేగాలను పంచుకుంటూ వారు మళ్లీ మనసు విప్పి ప్రేమించడానికి ఒక మార్గదర్శిగా తోడుంటారు. షో ముగిసే సమయానికి వారు తమకు నచ్చిన భాగస్వామిని ఎంచుకుని సరికొత్త జీవితాన్ని ప్రారంభించవచ్చు.

ఈ షోకు సంబంధించిన అఫీషియల్ పోస్టర్‌ను తాజాగా విడుదల చేశారు. ఇందులో గాయపడిన గుండెకు రమ్యకృష్ణ ప్యాచ్-అప్ చేస్తూ కనిపిస్తున్న లుక్ ప్రేక్షకులు, ముఖ్యంగా నేటి జెన్-జీ యూత్‌ను బాగా ఆకట్టుకుంటోంది. 'మరో అవకాశం.. మరో ప్రేమకథ' అనే క్యాప్షన్‌తో ఈ షోపై ఆసక్తిని పెంచేశారు.ఓ ఓటీటీలోకి గ్రాండ్‌గా ఎంట్రీ ఇస్తూనే మరోవైపు సినిమాల్లోనూ రమ్యకృష్ణ బిజీగా ఉన్నారు. సూపర్ స్టార్ రజినీకాంత్ సరసన ఆమె నటించిన బ్లాక్‌బస్టర్ సినిమా 'జైలర్' సీక్వెల్ 'జైలర్ 2'లో నటిస్తున్నారు. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రాబోతున్న ఈ క్రేజీ సీక్వెల్‌లో ఆమె తన పాపులర్ 'విజయ ముత్తువేల్ పాండియన్' పాత్రను మరోసారి పోషిస్తున్నారు. ఈ సినిమాలో ఎస్.జె. సూర్య కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు.


# నార్నే నితిన్ 5.. క్రేజీ పోస్టర్ లో ఎన్టీఆర్ కూడా




వరుస విజయాలతో టాలీవుడ్ లో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నాడు యంగ్ హీరో నార్నే నితిన్. ప్రతి సినిమాలోనూ తనదైన నటనతో యూత్ కు బాగా కనెక్ట్ అవుతున్నాడు. లేటెస్ట్ గా తన కెరీర్ లో 5వ ప్రాజెక్ట్ కు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చేసింది. పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన కొత్త పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్ ను ప్రతిష్టాత్మక కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాత వెంకట్ కే నారాయణ ఎంతో గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. యశ్, మెగాస్టార్ లాంటి హీరోలతో భారీ బడ్జెట్ సినిమాలను నిర్మిస్తున్న ఈ నిర్మాణ సంస్థ ఇప్పుడు నార్నే నితిన్ తో చేతులు కలపడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. గతంలో జూనియర్ లాంటి సినిమాతో మంచి పేరు తెచ్చుకున్న రాధాకృష్ణ రెడ్డి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు.:ర్శకుడు రాధాకృష్ణ రెడ్డి ఈ సినిమాను పూర్తి స్థాయి యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కించబోతున్నాడు. సినిమా అనౌన్స్మెంట్ కోసం డిజైన్ చేసిన పోస్టర్ ఐడియా నిజంగా నెక్స్ట్ లెవెల్ లో ఉందని చెప్పాలి. రెగ్యులర్ గా వచ్చే ఫస్ట్ లుక్ ఫార్మాట్ కు పూర్తి భిన్నంగా ఒక ఇన్స్టాగ్రామ్ పోస్ట్ లాగా దీన్ని క్రియేట్ చేశారు. నీలిరంగు ఆకాశం బ్యాక్ డ్రాప్ లో కనిపిస్తున్న ఈ పోస్టర్ చూడగానే మంచి ఫ్రెష్ ఫీల్ ఇస్తుంది. ఆ పోస్టర్ లో హీరో నితిన్ క్యాజువల్ డ్రెస్ లో ఒక గోడ మీద కూర్చుని చాలా రిలాక్స్ గా కిందకు చూస్తున్నాడు. అతనికి ఎదురుగా ఎర్రటి డ్రెస్ లో ఉన్న ఒక అందమైన అమ్మాయి నిలబడి ఉంది. ఆమె కేవలం వెనక వైపు నుంచి మాత్రమే కనిపిస్తోంది. ఆమె తన చేత్తో ఇన్స్టాగ్రామ్ లోని హార్ట్ సింబల్ ను టచ్ చేస్తున్నట్లుగా పోస్టర్ ను డిజైన్ చేసిన తీరు భలేగా సెట్ అయింది.ఈ క్యూట్ పోస్టర్ చూస్తేనే ఇది పక్కా రొమాంటిక్ లవ్ స్టోరీ అని మనకు ఇట్టే అర్థమైపోతుంది. ఇక ఇందులో రాసిన క్యాప్షన్ కూడా నెటిజన్లను విపరీతంగా అట్రాక్ట్ చేస్తోంది. ఆకాశంలో ఉంటది మూను.. నువ్వే నా లైఫ్ కి క్వీను అంటూ రాసిన ఆ కొటేషన్ ఫన్నీగా ఉంది. దానికి తోడు వాడిన క్రేజీ హ్యాష్ ట్యాగ్స్ యూత్ కు కనెక్ట్ అవుతున్నాయి. ఇందులో కామెడీ, ఎమోషన్స్ గట్టిగానే ఉండబోతున్నాయని క్లారిటీ వచ్చేసింది. ఈ పోస్టర్ లో మేకర్స్ వాడిన మరో మాస్టర్ స్ట్రోక్ ఏంటంటే.. గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ ఈ పోస్ట్ ను లైక్ చేసినట్లుగా అందులో చూపించారు. లైక్డ్ బై జూనియర్ ఎన్టీఆర్ అని అక్కడ ప్రింట్ చేయడం ఫ్యాన్స్ కు మంచి కిక్ ఇస్తోంది. నార్నే నితిన్ కు బెస్ట్ బర్త్ డే గిఫ్ట్ గా వచ్చిన ఈ ప్రాజెక్ట్ లో నటించే మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలోనే ప్రకటించనున్నారు.

# వెంకటేష్ డబుల్ ధమాకా..

## 100 రోజుల్లో 2 సినిమాలు!



విక్టరీ వెంకటేష్ రూటే సపరేట్ ఎలాంటి హడావుడి, ఆర్భాటం లేకుండా సైలెంట్‌గా బాక్సాఫీస్ హిట్లు కొట్టడం ఆయనకు మాత్రమే సాధ్యం. సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ గారు సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ సక్సెస్‌లు అందుకుని ఫుల్ ఫామ్‌లో ఉన్న వెంకీ.. ఇప్పుడు తన అభిమానులకు సరికొత్త డబుల్ ట్రీట్ ఇవ్వడానికి రెడీ అయ్యారు. కేవలం 100 రోజుల గ్యాప్‌లోనే రెండు భారీ సినిమాలతో థియేటర్లలో సందడి చేస్తూ బాక్సాఫీస్ వద్ద డబుల్ ధమాకా సృష్టించబోతున్నారు. ఆ వివరాలు చూద్దాం.

దసరా బరిలో ఆదర్శ కుటుంబం: వెంకటేష్ సోలో హీరోగా నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ఆదర్శ కుటుంబం' ఒకటి. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది. భారీ తారాగణం, ప్యూర్ ఫ్యామిలీ ఎమోషన్స్‌తో వస్తున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 2న దసరా మరియు గాంధీ జయంతి కానుకగా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. త్రివిక్రమ్ మార్క్ డైలాగులు, వెంకీ టైమింగ్ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానున్నాయి.సంక్రాంతి విందుగా 'వెంకీ - అనిల్' 5వ చిత్రం: 'ఆదర్శ కుటుంబం' విడుదలైన సరిగ్గా 100 రోజుల గ్యాప్‌తో వెంకటేష్ మరో భారీ సినిమాతో జనం ముందుకు రానున్నారు. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో గురువారమే ఘనంగా ప్రారంభమైన ఈ చిత్రం 2027 సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల కానుంది. ఎఫ్2, ఎఫ్3 లాంటి బ్లాక్‌బస్టర్స్ తర్వాత వీరి కాంబోలో వస్తున్న ఐదో సినిమా ఇది. ఈసారి నందమూరి కళ్యాణ్ రామ్ కూడా తోడవడంతో థియేటర్లలో నవ్వుల పండగ గ్యారెంటీ అనిపిస్తోంది.

# మోనాల్! స్టైలిష్ కమ్‌బ్యాక్



గుజరాతీ భామ మోనాల్ గజ్జర్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. అల్లరి నరేష్ 'సుడిగాడు' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి, ఆ తర్వాత 'బిగ్‌బాస్ తెలుగు సీజన్ 4'తో తెలుగు రాష్ట్రాల్లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ భామ సాంప్రదాయ చీరకట్టులో దేవలోక రంభలా కనిపించే మోనాల్, అటు మోడరన్ డ్రెస్సుల్లోనూ తన గ్లామర్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తుంటుంది. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఆల్-బ్లాక్ మోడరన్ అవుట్‌ఫిట్ పిక్స్, దానికి పెట్టిన ఒక పవర్‌ఫుల్ క్యాప్షన్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ విశేషాలు చూద్దాం..ఆల్-బ్లాక్ డ్రెస్‌లో మోనాల్ మెరుపులు: తాజా ఫొటోషూట్‌లో మోనాల్ గజ్జర్ స్టైలిష్ అండ్ మోడరన్ ఆల్-బ్లాక్ కో-ఆర్డ్ సెట్‌లో మెరిసిపోయింది. డీప్ ప్లంగింగ్ వీ-నెక్లైన్, నడుము భాగంలో కటౌట్ డిజైన్, కింద ఫ్లేర్డ్ రఫుల్డ్ పెప్లమ్ హెమ్‌తో ఉన్న స్లీవ్‌లెస్ టాప్ ఆమెకు పర్ఫెక్ట్ లుక్ ఇచ్చింది. ఇక దీనికి మ్యాచింగ్‌గా హై-వైస్టెడ్, ఫ్లోవీ వైడ్-లెగ్ బ్లాక్ ట్రౌజర్స్ ధరించి తన టాప్ స్టైలింగ్‌ను మరింత బ్యాలెన్స్ చేసింది. ఈ మోడరన్ దుస్తుల్లో మోనాల్ గ్లామర్ నెక్స్ట్ లెవెల్‌లో ఉందంటున్నారు ఫ్యాన్స్.

# శ్రీను వైట్ల దర్శకత్వంలో 'జార్జ్ క్రిష్'



ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ ప్రస్తుతం సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'భోగి' చిత్రంతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాను ఆగస్టు 28న థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. 'భోగి' షూటింగ్ పూర్తి కాగానే, శర్వానంద్... డైరెక్టర్ శ్రీను వైట్ల దర్శకత్వంలో ఒక అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌ను పట్టాలెక్కించనున్నాడు. ఇక ఈ నూతన చిత్రానికి సంబంధించిన ఆఫీస్ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమం బుధవారం జూబ్లీ హిల్స్‌లో ఘనంగా జరిగింది. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ-ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకోగా, ఈ ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌కు 'జార్జ్ క్రిష్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో శర్వానంద్ సరసన యంగ్ బ్యూటీ ప్రీతి ముకుందన్‌ను హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇక ఈ చిత్రాన్ని అనిల్ సుంకర నిర్మించనుండగా ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఆగస్టు నెలలో ప్రారంభం కానుంది. శర్వానంద్, -శ్రీను వైట్ల కాంబినేషన్‌లో వస్తున్న ఈ ఎంటర్‌టైనర్‌ను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613